

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 13-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 152 రూ॥ 6.00





# మాస్ ఫాలోయింగ్ లీడర్ హరీష్‌రావు

## సమర్థతే ప్రజల్లో అభిమానం పెరగడానికి కారణం






- కేసీఆర్‌కు నమ్మిన బంటు
- ఏడుసార్లు సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుపు
- తెలంగాణ రాజకీయాల్లో అజేయశక్తి
- ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర
- తెలంగాణ సెంటిమెంట్ రగిల్చడంలో దిట్ట
- లాఠీలకు వెరవని ధీరుడు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



- పార్టీలో ట్రబుల్ షూటర్‌గా ప్రసిద్ధుడు
- గణాంకాలతో ప్రత్యర్థులపై విమర్శలు
- మంత్రిగా సమర్థవంతమైన సేవలు

హైదరాబాద్, నేటిధాత్రి: తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ, వ్యూహాత్మక చతురత కలిగిన అగ్రశ్రేణి నాయకులలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఒకరు.బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తర్వాత అంతటి మాస్ ఫాలోయింగ్, క్యాడర్‌పై పట్టు ఉన్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు ఆయన పోషించిన పా త్ర, మంత్రిగా ఆయన చూపిన సమర్థత ప్రజల్లో ఆయనకు మంచి అభిమానాన్ని సంపాదించిపెట్టింది. హరీష్ రావు తన 32వ ఏటనే (2004లో) సిద్దిపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. సిద్దిపేట శాసనసభ నియోజకవర్గం నుండి వరుసగా 7 సార్లు (ఉప ఎన్నికలతో కలిపి) భారీ మెజారిటీలతో విజయం సాధించి, తెలంగాణ రాజకీయాల్లోఅజేయ శక్తిగా నిలిచారు. దేశంలోనే అత్యంత తక్కువ వయస్సులో (46 ఏళ్లకే) 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. సిద్దిపేట ప్రజలకు, ఆయనకు మధ్య ఉన్న బంధం ఎంత బలమైనదో ఆయన సాధించే లక్షకు పైగా మెజారిటీలే నిదర్శనం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో హరీష్ రావు పోరాట పటిమ అనన్యసామాన్యం. కేసీఆర్ ఢిల్లీ వేదికగా రాజకీయ వ్యూహాలు రచిస్తుంటే, హరీష్ రావు తెలంగాణ గడ్డపై క్షేత్రస్థాయిలో ఉద్య మాన్ని నడిపించారు. 'మిలియన్ మార్చ్', 'సకల జనుల సమ్మె', 'వంటా-వార్పు' వంటి చారిత్రాత్మక ఉద్యమాల్లో ఆయన ముందుండి నడిచారు.తెలంగాణ కోసం పదవులను తఅణప్రాయంగా భావించి పలుమార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఉద్యమ సమయంలో పోలీసుల లాఠీదెబ్బలకు అదరక, బెదరక అకుంఠిత దీక్షతో పోరాడారు. ప్రజల్లో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చడంలో ఆయన ప్రసంగాలు, వ్యూహాలు కీలక పాత్ర పోషించాయి. కేసీఆర్‌కు 'ట్రబుల్ షూటర్'గా, అన్నివేళలా అండగా...బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) కు హరీష్ రావు అత్యంత నమ్మకస్తుడైన సేనాధిపతిగా వ్యవహరించారు. పార్టీకి ఏ చిన్న కష్టం వచ్చి నా, ఎన్నికల్లో క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కేసీఆర్ గుర్తుంచుకునే మొదటి పేరు హరీష్ రావు. అందుకే ఆయనను పార్టీ వర్గాలు "ట్రబుల్ షూటర్" అని పిలుస్తాయి. పార్టీ అంతర్గత పరిణామా లు లేదా పదవుల కేటాయింపుల్లో ఎలాంటి సమీకరణాలు మారినప్పటికీ, ఆయన కేసీఆర్ పట్ల తన నమ్మకాన్ని, విధేయతను ఎప్పుడూ వీడలేదు. "కేసీఆర్ నా గురువు, నా బాస్" అని ప్రకటిస్తూ, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ కేసీఆర్‌కు రక్షణ కవచంగా నిలిచారు. మంత్రిగా అసాధారణ సమర్థతహరీష్ రావు ఏ శాఖను చేపట్టినా అందులో తనదైన ముద్ర వేసి, అసాధారణ సమర్థతను నిరూపించుకున్నారు.




- విపక్షనేతగా కాంగ్రెస్‌ను ముప్పుతిప్పలు పెడుతున్న వైనం
- రేవంత్‌ను సమర్థవంతంగా ఢీకొడుతున్న నేత

### అరుదైన మైలురాళ్లు

హరీష్ రావు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నికల విజయాల్లో అనేక అరుదైన మైలురాళ్లను దాటడమే కాదు, రికార్డులను సఅష్టించారు. ఓటమి అనేది ఎరుగని నాయకుడిగా ఆయన సాధించిన ఎన్నికల రికార్డుల లను పరిశీలిస్తే సిద్దిపేట శాసనసభ నియోజకవర్గం నుండి 2004 (ఉప ఎన్నిక), 2004 (సాధారణ ఎన్నికలు), 2008 (ఉప ఎన్నిక), 2009, 2014, 2018, మరియు 2023 సాధారణ ఎన్నికల్లో వరుసగా 7 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది అజేయ శక్తిగా నిలిచారు. భారతదేశంలోనే అత్యంత తక్కువ వయస్సులో (కేవలం 46 ఏళ్లకే) 6 సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. సాధారణంగా ఎన్నికల్లో వేలల్లో మెజారిటీ రావడమే గొప్ప విషయం. కానీ, హరీష్ రావు సిద్దిపేటలో 2014, 2018 ఎన్నికల్లో 1,00,000 కంటే ఎక్కువ ఓట్ల అఖండ మెజారిటీతో విజయం సాధించి సరికొత్త రికార్డు సఅష్టించారు. 2023 ఎన్నికల్లోనూ దాదాపు 82 వేలకు పైగా ఓట్ల భారీ మెజారిటీని దక్కించుకున్నారు. పార్టీ అత్యవసర పరిస్థితుల్లో, ఉప ఎన్నికల్లో ఇతర నియోజకవర్గాల గెలుపు బాధ్యతలను భుజాన వేసుకుని, హరీష్ రావు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసేవారు. తాను ప్రాతినిధ్యం వహించే సిద్దిపేటలో ఆయన సొంతంగా పెద్దగా ప్రచారం చేయకపోయినా, అక్కడి ప్రజలే స్వచ్ఛందంగా ఆయనను భారీ మెజారిటీలతో గెలిపించడం ఒక అరుదైన రికార్డు.

### ఉద్యమంలో క్షేత్రస్థాయి కమాండర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో హరీష్ రావును 'క్షేత్రస్థాయి కమాండర్' అని పిలవడానికి వెనుక ఆయన చూపిన అసాధారణ పోరాట పటిమ, వ్యూహాత్మక చతురత ఉన్నాయి. కేసీఆర్ జాతీయ స్థాయిలో రాజకీయ వ్యూహాలు రచిస్తూ, ఢిల్లీ వేదికగా చర్చలు జరుపుతుంటే, హరీష్ రావు తెలంగాణ గడ్డపై ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో నడిపించిన అసమాన సేనాధిపతిగా నిలిచారు. ప్రతిపక్షాలు లేదా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఉద్యమాన్ని అణచివేయాలని చూసిన ప్రతిసారీ, క్షేత్రస్థాయిలో దానికి ప్రతివ్యూహాలు రచించడంలో హరీష్ రావు సిద్ధహస్తుడు. 'మిలియన్ మార్చ్', 'సకల జనుల సమ్మె', 'వంటా-వార్పు', 'రైల్ రోకో' వంటి చారిత్రాత్మక ఉ ద్యమాల్లో ప్రజలను భారీగా సమీకరించి, ముందుండి నడిపించారు.లాఠీలకు, కేసులకు వెరవని ధీరుడు. ఉద్యమ సమయంలో పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా, లాఠీఛార్జీలు చేసినా అదరక, బెదరక నిర్భయంగా ముందుకు సాగారు. వందలాది పోలీస్ కేసులు, అరెస్టులను ఎదుర్కొన్నారు. జైలుకు వెళ్ళడానికైనా, అర్ధరాత్రి ఆందోళనలు చేపట్టడానికైనా ఆయన ఎప్పుడూ వెనుకాడలేదు. ఉద్యమ సమయంలో ఎక్కడ ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా, పోలీసులు అరెస్ట్ చేసినా హరీష్‌రావు అక్కడ ప్రత్యక్షమయ్యేవారు. పోలీస్ స్టేషన్ల ముందుకు వెళ్లి మరీ కార్యకర్తలను విడిపించుకొచ్చేవారు. ఈ గుణమే ఆయనను ఉద్యమకారుల్లో అత్యంత ఆదరణ కలిగిన నాయకుడిగా మా ర్చింది. ఉమ్మడి పాలకుల వివక్షను, నీళ్లు, నిధులు,



నియామకాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని క్షేత్రస్థాయి ప్రజలకు అర్థమయ్యేలా విడమరిచి చెప్పడంలో ఆయన ప్రసంగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. తెలంగాణ ఆకాంక్షను చాటడానికి, ఉద్యమ తీవ్రతను కేంద్రానికి తెలియజేయడానికి కేసీఆర్ పిలుపునిచ్చిన ప్రతిసారీ తన ఎమ్మెల్యే పదవికి నిమిషాల్లో రాజీనామాచేసి క్షేత్రస్థాయిలో ప్రజా క్షేత్రంలోకి వెళ్ళిపోయేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే, తెలంగాణ ఉద్యమ జ్వాల ప్రతి పల్లెకూ, ప్రతి గుండెకూ తాకేలా క్షేత్రస్థాయిలో సైనికుడిలా పనిచేసిన కమాండర్ హరీష్ రావు.






### మిలియనియం మార్చ్, సకలజనుల సమ్మె లో కీలకపాత్ర

తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన 'మిలియన్ మార్చ్' (మార్చి 10, 2011), 'సకల జనుల సమ్మె' (సెప్టెంబర్ 13, 2011) లలో హరీష్ రావు పోషించిన పాత్ర అద్వితీయం.నాడు సీమాంధ్ర ప్రభుత్వం, పోలీసులు విధించిన కఠిన ఆంక్షలను ధిక్కరిస్తూ ఆయన క్షేత్రస్థా యిలో వ్యూహకర్తగా, ఒక వీర సైనికుడిగా ముందుండి నడిచారు. 2011 మార్చి 10న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మిలియన్ మార్చ్ నిర్వహించాలని

06 లో



22nd ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 13-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 152 రూ॥ 6.00




# అహాన్ని వీడి ఆనంద నిలయానికి..




## సన్యాసి మనసులో భక్తి అగ్ని రగిల్చిన తిరుమల

- తిరుమలలో యు.పి.సీఎం. యోగి ఆదిత్యనాథ్ బాలాజీ దివ్య దర్శనం
- కాశీ విశ్వనాథుని ఆశీస్సులతో వేంకటేశ్వరుని సన్నిధికి...
- సామాన్య భక్తుడిలా క్యూలైన్లలో నడిచిన యోగి
- రామ-శివభూమి నుంచి విష్ణుధామానికి...
- తిరుమలలో ఆధ్యాత్మిక శాంతిని అనుభూతి చెందిన యోగి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888




- ప్రాచుర్యం కాదు...పరమాత్మ చింతనే ముఖ్యం
- తిరుమలలో యోగి ఆదిత్యనాథ్ మార్క్ నిష్కామ భక్తి



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈనెల 7న కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ పర్యటన ఆయనలోని ఆధ్యాత్మిక భావనలను మరింతగా ప్రజ్వరింపజేసింది. ఉత్తర-దక్షిణ భారత దేశాల సంస్కృతి, ఆధ్యాత్మిక బంధాన్ని ప్రతిబింబించేలా ఆయన తిరుమల పర్యటన సాగింది. యోగి ఆదిత్యనాథ్ అనుభూతియోగి ఆదిత్యనాథ్ ఒక పీఠాధిపతి, సన్యాసి కావడం వల్ల తిరుమల కొండలపై ఉన్న దివ్యమైన ఆధ్యాత్మిక శక్తి ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. తిరుమల క్షేత్రాన్ని సాక్షాత్తు శ్రీహరి కొలువై ఉన్న పర మ పవిత్రమైన, ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లే దివ్యధామంగా ఆయన అభివర్ణించారు. శ్రీవారి అద్భుతమైన దర్శనం, ఆలయంలోని పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన క్యూ లైన్ల నిర్వహణ, కొండలపై వ్యాపించి ఉన్న భక్తిభావం తన మనస్సుకు ఎనలేని ప్రశాంతతను, పరవశాన్ని కలిగించాయని ఆయన పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ, హిందూ స నాతన ధర్మ ప్రచారంలో ముందంజలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అద్భుతమైనఏర్పాట్లను మరియు నిత్య అన్నదాన విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తర ప్రదేశ్ (శివ, రామ భూమి)ు ఆంధ్ర ప్రదేశ్ (వెంకటేశ్వర భూమి) పోలికయోగి ఆదిత్యనాథ్ తన ప్రసంగంలో ఉత్తర భారతదేశాన్ని, దక్షిణ భారతదేశాన్ని ఆధ్యాత్మికంగా అనుసంధానించే అంశాలను ప్రస్తావించారు. కొన్ని వందల సంవత్సరాల క్రితమే జగద్గురు శ్రీ రామానుజాచార్యులు ఉత్తర మరియు దక్షిణ భారతదేశాన్ని ఆధ్యాత్మికంగా ఏకం చేయడానికి ఎంతో కృషి చేశారని యోగి గుర్తుచేసుకున్నారు. అదే పరంపరను నేడు మనం కొనసాగిస్తున్నామని చెప్పారు. ఉత్తరప్రదేశ్ శ్రీరాముడు, శివుడు (కాశీ విశ్వనాథుడు) కొలువైన పుణ్యభూమి అయితే, ఆంధ్రప్రదేశ్ శ్రీ మహావిష్ణువు స్వరూపమైన వేంకటేశ్వర స్వామి వెలసిన దివ్యభూమి. తిరుమలలో రామానుజాచార్య సం ప్రదాయంలో భాగంగా నిర్వహించిన ప్రభు రామ్, హనుమంతుడి శోభాయాత్రలో పాల్గనే భా గ్యం తనకు దక్కడం విశేషమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ఉన్న ఉత్తరప్రదేశ్, కలియుగ దైవం వేంకటేశ్వరుడు ఉన్న ఆంధ్రప్రదేశ్ మరియు యావత్ భారతదేశం సుభిక్షంగా, ఐక్యంగా ఉంటూ మరింత పురోగతి సాధించాలని శ్రీవారి సన్నిధిలో తాను ప్రత్యేక పూజలు చేసినట్లు యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ విధంగా, తిరుమలలోని దివ్య వా తావరణం ఒక యోగిగా ఆయనలోని భక్తి అగ్నిని రగిలించడమే కాకుండా, సనాతన ధర్మం ద్వారా భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చే సాంస్కృతిక బంధాన్ని మరింత బలోపేతం చేసింది.

### అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవం

యోగి ఆదిత్యనాథ్ తిరుమల పర్యటన అనేది ఒక సన్యాసి అంతరాత్మలో దైవిక శక్తి మేల్కనే అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవం. రాజకీయాల్లో మునిగితేలే ముఖ్యమంత్రులు తిరుమలను సందర్శిస్తే, ప్రచార ఆర్భాటం తప్ప భక్తి భావం కనిపించదు. కానీ ఎటువంటి ఆర్భాటం లేకుండా, నిరంతరం భగవంతుడితో అనుసంధానమై వుండే ఒక సన్యాసి ముఖ్యమంత్రి శ్రీవారిని దర్శించుకోవడంలో భౌతిక ఆర్భాటాలకంటే, ఆధ్యాత్మిక జ్ఞాన దీప్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. లౌకిక వాసనల్లో మునిగిపోయినవారు దీన్నిఅనుభూతి చెందలేరు. అందువల్లనే యోగి ఆదిత్యనాథ్ పర్యటన కేవలం భౌతికమైన ప్రయాణం కాదు. ఒక పీఠాధిపతిగా సమాజాన్ని ధర్మ మార్గంలో నడిపించే నాయకుడికి, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధి ఒక నూతన ఉత్తేజాన్ని, అంతర్గత చైతన్యాన్ని ప్రసాదించింది. తిరుమల దివ్య వాతావరణం ఆయనలోని సన్యాస తత్త్వాన్ని ఏ విధంగా ప్రభావితం చేసిందో ఆధ్యాత్మిక కోణంలో పరిశీలిద్దాం. ఒక సన్యాసి బాహ్య ప్రపంచపు కోలాహలానికి దూరంగా ఉంటూ నిరంతరం ఈశ్వర చింతనలో ఉంటాడు. అయితే తిరుమల ఆ నంద నిలయం లాంటి పవిత్ర క్షేత్రంలో కాలుమోపినప్పుడు, అక్కడ లక్షలాది మంది భక్తుల సమూహం మధ్య కనిపించే నిశ్శబ్దం, ఆ దివ్య శక్తి యోగి ఆదిత్యనాథ్‌ను ఎంతగానో ఆకట్టుకున్నా యి. గర్భగుడిలో శ్రీవారి రూపం చూసిన క్షణంలో ఆయనలోని తపస్సు మరింతగా ప్రజ్వరిల్లింది. ఇది బాహ్య పూజలకు అతీతంగా ఆత్మను పరమాత్మలో లీనం చేసే ఒక పవిత్రమైన అనుభూతి. శివుడు మరియు విష్ణువుల అభేద తత్త్వంభారతీయ సనాతన ధర్మంలో శివకేశవులకు భేదం లే దు. ఉత్తరప్రదేశ్‌లో కాశీ విశ్వనాథుని రూపంలో ప్రళయకారుడైన శివుడు భక్తులను అనుగ్రహి స్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల శ్రీనివాసుని రూపంలో పాలింపజేసే విష్ణుమూర్తి కొలువుదీరా డు. యోగి ఆదిత్యనాథ్ ఈ రెండు ప్రాంతాలను పోల్చడం ద్వారా భారతదేశపు అద్భుతమైన ఆ ధ్యాత్మిక ఐక్యతను చాటిచెప్పారు.

### పోషణ, లయకార శక్తులకు ప్రతీక

కాశీ లయకారక శక్తికి ప్రతీక అయితే, తిరుమల రక్షణ మరియు పోషణకు ప్రతీక. ఈ రెండు శక్తుల కలయికే సనాతన ధర్మ సంపూర్ణత అని ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. రామానుజాచార్యుల ఆదర్శం శ్రీ రామానుజాచార్యులు ఎప్పుడో ఉ త్తర దక్షిణ భారతదేశాల మధ్య సాంస్కృతిక వారధిని నిర్మించారు. యోగి ఆదిత్యనాథ్ తిరుమల గడ్డపై ఆ పరంపరను గుర్తుచేసుకోవడం వెనుక ఒక గట్టి ఆధ్యాత్మిక సత్యం ఉంది. దేశ భౌగోళిక సరిహద్దులు వేర్వేరైనా, ఇక్కడి ప్రజల గుండెల్లో కొలువైన దైవభక్తి ఒక్కటే అనే సత్యాన్ని ఆయన మరోసారి ప్రపంచానికి గుర్తుచేశా రు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాకుండా, ఒక యోగిగా ఆయన చేసిన ఈ తులనాత్మక విశ్లేషణదేశ సమగ్రతకు ఆధ్యాత్మిక బలాన్ని ఇస్తుంది. ధర్మ స్థాపన కోసం నూతన శక్తితిరుమలలో వెలిగిన ఆ ఆధ్యాత్మిక అగ్ని కేవలం వ్యక్తిగత ఆనందం కోసం కాదు. ధర్మాన్ని రక్షించడానికి, సమాజం లో శాంతిభద్రతలను కాపాడటానికి నాయకులకు అంతులేని మానసిక స్థైర్యం కావాలి. శ్రీవారి దర్శనం ఆదిత్యనాథ్‌కు ఆ దివ్యమైన శక్తిని ప్రసాదించిందని, అందుకే ఆయన మరింత దృఢమైనసంకల్పంతో ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని ఈ పర్యటన స్పష్టం చేస్తోంది.

యోగి ఆదిత్యనాథ్ నాథ్ సంప్రదాయానికి చెందిన తీవ్రమైన యోగ సాధకులు (శివ రూపాన్ని ఆరాధించేవారు). తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారు భక్తి మార్గానికి, ప్రపత్తికి (శరణాగతికి) నిలువెత్తు రూపం. ఒక కఠోరమైన యోగ సాధకుడు, అత్యంత మధురమైన భక్తి సాగరంలో ఓలలాడటమే ఇక్కడి ఆధ్యాత్మిక అగ్ని. జ్ఞాన-యోగ మార్గాలు భక్తి మార్గంతో కలిసినప్పుడు ఆత్మ మరింతగా ప్రకాశిస్తుంది అనడానికి ఈ పర్యటనే ఒక నిదర్శనం. తిరుమల కొండలు కేవలం రాతికొండలు కావు, అవి శేషాద్రి (ఆదిశేషుని స్వరూపం). కొన్ని వేల సంవత్సరాలుగా కోట్ల మంది భక్తుల ప్రార్థనలు, మంత్రోచ్ఛారణల వల్ల అక్కడి వాతావరణంలో ఒక శక్తివంతమైన దైవిక వలయం ఏర్పడింది. ఒక సామాన్యుడికే అక్కడికి వెళ్తే మనశ్శాంతి లభిస్తుంది, అలాంటిది నిరంత రం మంత్ర సాధన చేసే ఒక యోగికి అక్కడి తరంగాలు ఆయనలోని ఆధ్యాత్మిక అగ్నిని మరింతగా ప్రజ్వరింపజేయడంలో ఆశ్చర్యం లేదు. ఒక యోగి ఎప్పుడూ తన స్వార్థం కోసం ప్రార్థించడు. ఉత్తరప్రదేశ్ (శివ భూమి) మరియు ఆంధ్రప్రదేశ్ (విష్ణు భూమి) లీనమవడమంట...లయ కారక శక్తి (శివుడు) సమాజంలోని అన్యాయాన్ని, అక్రమాలను అంతం చేస్తుంటే, స్థితి కారక శక్తి (విష్ణువు) ప్రజలను రక్షిస్తూ ఐశ్వర్యాన్ని, సుభిక్షాన్ని ప్రసాదిస్తుంది. ఈ రెండు శక్తుల కలయికే దేశ రక్షణకు, లోకకల్యాణానికి మూలస్తంభం.

### శోభాయాత్ర: అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం

యోగి ఆదిత్యనాథ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సందర్భంగా అక్కడ జరిగిన శ్రీరాముని శోభాయాత్ర (ఉత్సవం) ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టంగా నిలిచింది. యోగి ఆదిత్యనాథ్ పర్యటించిన రోజు పునర్వసు నక్షత్రం కావడం విశేషం. శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు సందర్భంగా తిరుమల ఆలయంలో శ్రీ సీతా, లక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామి వారి ఉత్సవమూ ర్తులను ప్రత్యేకంగా ఊరేగించారు. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితమే జగద్గురు శ్రీ రామానుజాచార్యులు తిరుమలలో శ్రీవారి సేవలతో పాటు శ్రీరాముడు, హనుమంతుని ఉత్సవాలను నిర్వహించే పరంపరను మరియు విశిష్ట సాంప్రదాయాన్ని నెలకొల్పారు. ఆ సంప్రదాయంలో భాగం గా జరిగిన ఈ శోభాయాత్రను స్వయంగా వీక్షించే భాగ్యం తనకు దక్కడంపై యోగి ఆదిత్యనాథ్అత్యంత ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయోధ్యలో శ్రీరాముని మందిర నిర్మాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యోగి ఆదిత్యనాథ్ , కలియుగ దైవం వేంకటేశ్వరునితో పాటు అదే రోజు తిరుమల గడ్డపై మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముని, హనుమంతుని దివ్య రూపాన్ని శోభాయా త్రలో దర్శించుకోవడం ఒక గొప్ప దైవిక సంకేతంగా భావించారు. యోగి ఆదిత్యనాథ్ సాధారణ భక్తులతో కలిసి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించినప్పుడు మరియు శోభాయాత్ర సమయంలో అక్కడున్న వేలాది మంది భక్తులు ఆయనను చూసి ఎంతో ఉ త్సాహంతో "జై శ్రీరామ్", "భారత్ మాతా కీ జై" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ పవిత్రమైన ఊరేగింపు మరియు శోభాయాత్ర సమయంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి గారితో పాటు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు కూడా పాల్గని యోగి గారికి సాంప్రదాయబద్ధంగా గౌరవాన్ని అందించారు. ఈ శోభాయాత్ర ద్వారా ఉత్తరాదిన ఉన్న అయోధ్య శ్రీరాముని చైతన్యానికి, దక్షిణాదిన ఉన్న తిరుమల శ్రీవారి వైభవానికి మధ్య ఉన్న అనంతమైన ఆధ్యాత్మిక బంధాన్ని యోగి ఆదిత్యనాథ్ గారు ప్రశంసించారు.

### సెలబ్రిటీల ప్రచారానికి భిన్నం

యోగి ఆదిత్యనాథ్ తిరుమల శ్రీవారి దర్శనాన్ని, కేవలం ప్రాచుర్యం లేదా ప్రచారం కోసం వచ్చే ఇతర ప్రముఖులతో (రాజకీయ నాయకులు, సినీ నటులు, పారిశ్రామికవేత్తలు) పోల్చినప్పు డు వారి మధ్య స్పష్టమైన, లోతైన ఆధ్యాత్మిక వ్యత్యాసాలు కనిపిస్తాయి. ఒక వైపు భౌతిక ప్రయోజనాలు, ఇమేజ్ కోసం జరిగే పర్యటనలు ఉంటే.. మరోవైపు అంతర్గత చైతన్యం, సనాతన ధర్మ రక్షణ కోసం సాగే ఆధ్యాత్మిక ప్రయాణం ఉంటుంది. సాధారణ ప్రముఖులు (సినీ నటులు, పారి శ్రామికవేత్తలు, ఇతర నేతలు) వ్యక్తిగత కోరికలు (సినిమా విజయం, వ్యాపార లాభాలు, ఎన్నికల్లో గెలుపు) లేదా కేవలం పబ్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తారు. కెమెరాలకు ఫోజులివ్వడం, విఐపి ప్రోటోకాల్‌తో వీలైనంత వేగంగా వెళ్లడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతారు. వారి పర్యటనలు గ్లామర్, మీడియా బజ్ సృష్టిస్తాయి కానీ సమాజానికి పెద్దగా ఆధ్యాత్మిక సందేశాన్ని ఇవ్వవు. స్వామివారినిదర్శించుకుని వెంటనే తిరిగి వెళ్ళిపోతారు. క్షేత్ర వ్యవస్థలపై పెద్దగా దృష్టి పెట్టరు.

ముఖ్యమంత్రిగా కాకుండా ఒక సన్యాసి, పీఠాధిపతి గా యోగి ఆదిత్యనాథ్ లోకకల్యాణం, దేశ సుభిక్షం మరియు సనాతన ధర్మ ఐక్యతను చాటడానికే ప్రాధాన్యమిచ్చారు. లోకకల్యాణం, దేశ సుభిక్షం మరియు సనాతన ధర్మ ఐక్యతను చాటడం. ఒక సాధారణ భక్తుడిలా నిరాడంబరంగా ఉండటం. గర్భగుడిలో సాధకుడిలా కళ్లు మూసుకుని దివ్యత్వాన్ని అనుభవించారు. యోగి ఆది త్యనాథ్ సందర్శన భక్తులలో భక్తి అగ్నిని రగిలిస్తుంది. భరతఖండపు ఆధ్యాత్మిక వారసత్వాన్ని దేశ ప్రజలకు గుర్తుచేస్తుంది. ఆలయ పరిశుభ్రత, భక్తుల రద్దీ నిర్వహణ మరియు నిత్య అన్నదాన పథకం (1.5 లక్షల మందికి పైగా భోజనం) పనితీరును స్వయంగా పరిశీలించి అభినందించ డం విశేషం. సినిమా నటులు లేదా పారిశ్రామికవేత్తలు వచ్చినప్పుడు వారి చుట్టూ ఉండే హం గు, ఆర్భాటాలు వారి అహాన్ని ప్రతిబింబిస్తాయి. కానీ యోగి ఆదిత్యనాథ్ గారు దేశంలోనే అతి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ, తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా సాధారణ భక్తులతో కలిసి నడుస్తూ స్వామివారి సన్నిధికి వెళ్లారు. భగవంతుని ముందు అందరూ సమానమే అనే సన్యాస తత్త్వానికి ఇది నిదర్శనం. సాధారణ ప్రముఖులు "నా సినిమా హిట్ అవ్వా లి", "నా వ్యాపారం పెరగాలి" అని కోరుకుంటారు (సకామ భక్తి). కానీ ఒక యోగి తన పర్యటనలో జగద్గురు శ్రీ రామానుజాచార్యుల సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేస్తూ, ఉత్తర-దక్షిణ భారత దేశాల అనుసంధానాన్ని కాంక్షించారు. ఇది కేవలం స్వార్థ భక్తి కాదు, ఉన్నతమైన ఆధ్యాత్మిక అవగాహన (నిష్కామ భక్తి). ధనవంతులు, సినీ నటులు తిరుమల వైభవాన్ని ఒక పర్యాటక ప్రదేశంగా లేదా ఒక ఆచారంగా చూస్తారు. కానీ నిరంతరం నాథ్ సంప్రదాయ యోగసాధనలో ఉండే యోగి ఆదిత్యనాథ్ లాంటి వారికి, తిరుమల కొండలలోని దైవిక తరంగాలు స్పష్టంగా అనుభవంలోకి వస్తాయి. అందుకే ఆయన అక్కడ జరిగిన శ్రీరాముని శోభాయాత్రలో ఒక సాధారణ భక్తుడిలా లీనమైపోయారు. ఈ విధంగా, ప్రాచుర్యం కోసం వచ్చే ప్రముఖుల సందర్శనలు కేవలం "బాహ్య కోలాహలం" లాంటివైతే, యోగి ఆదిత్యనాథ్ గారి దర్శనం మాత్రం "అంతర్గత నిశ్శబ్దం మరియు ఆధ్యాత్మిక చైతన్యం" తో కూడుకున్నది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



నిష్పక్షపాత వార్తల నిజదర్పణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 13-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 151 రూ॥ 6.00


# గణేశ్ ఉత్సవాలకు ఆటంకం వద్దు!





- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. సీఎం రేవంత్ ఆదేశం
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ఠ బందోబస్తు
- నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు.. ఉత్సవాలు ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ
- మండపాల వివరాలు ముందుగానే పోలీసులకు ఇవ్వాలి.. నిర్వాహకులకు సీఎం సూచన

హైదరాబాద్, నేటిధాత్రి:
భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలగకుండా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై శాసనమండలి సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు.

### మండపాలకు ఉచిత విద్యుత్..

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకుని ఈ సదుపాయాన్ని పొందాలని సూచించారు. మండపాల ఏర్పాటు వివరాలను ముందుగానే పోలీసులకు అందిస్తే రాకపోకలు, బందోబస్తు నిర్వహణ సులభమవుతుందని చెప్పారు.

### నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు..

నగరంలో అభివృద్ధి చేస్తున్న చెరువుల్లో గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. చెరువుల చుట్టూ క్రేన్లు ఏర్పాటు చేయాలని, ఉత్సవాలు పూర్తయ్యే వరకు పురపాలక, పోలీసు శాఖలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రంలో నియంత్రణ గది ఏర్పాటు చేసి, పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు.

### శాంతిభద్రతలే కీలకం..

హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పండుగ వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు కూడా సహకరించాలని కోరారు. మండపాలకు ఆహ్వానించే అతిథుల వివరాలను స్థానిక పోలీసు కమిషనరేట్‌కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు ఎదురైనప్పుడు ముందస్తు చర్యలు తీసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. సమస్యలు ఏవైనా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.





# భవిష్యత్ టెక్నాలజీ హబ్ గా అమరావతి

- ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ధ్యేయం
- జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్
- 49 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాకులు, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు
- విజయవాడ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

విజయవాడ, నేటిధాత్రి:
ఆధునిక సాంకేతికతతో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేస్తామని ప్రకటించారు. అమరావతిలోని క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్రం సహకరించాలని కోరారు.
విజయవాడలో కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి వైద్యారోగ్య శాఖకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్లతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 సమీకృత ప్రజారోగ్య ప్రయోగశాలలను వర్చువల్‌గా ప్రారంభించారు. వీటి ద్వారా 500 క్రిటికల్ కేర్ పడకలు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక వైద్య సేవలు ప్రజలకు చేరువ కానున్నాయని తెలిపారు.
ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చంద్రబాబు అన్నారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవడం, యోగా, ప్రాణాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని, దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను అక్కడ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి అమోఘం

- చంద్రబాబు సారథ్యంలో ఏపీ సురక్షితం
- అమరావతి బయో వ్యాలీకి కేంద్రం అండ
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి



విజయవాడ, నేటిధాత్రి:
సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సీఎం చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ–నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.
అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని నడ్డా తెలిపారు. ప్రాజెక్టుపై చర్చించేందుకు త్వరలో కేంద్ర సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతామన్నారు. రాష్ట్ర 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ.. జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.
చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సురక్షితమైన చేతుల్లో ఉందని, ఆయన దార్శనికత కలిగిన నాయకుడని నడ్డా కొనియాడారు. "వంటిల్లే ఫార్మసీ.. ఆహారమే ఔషధం" అన్న చంద్రబాబు మాటలు నూటికి నూరు శాతం నిజమని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ!

## తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహణ





- రేవంత్‌ను అనుకరిస్తూ తలసాని వ్యంగ్యాస్త్రాలు
- కొండా సురేఖ తొలగింపుపై తీవ్ర సెటైర్లు
- 100 రోజుల హామీల అమలుపైనా చురకలు

హైదరాబాద్, నేటిధాత్రి:
అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ శనివారం తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించింది. ఈ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలపై బీఆర్ఎస్ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు.

### సీఎంగా తలసాని.. స్పీకర్‌గా మాణిక్‌రావు

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పీకర్ పాత్ర పోషించగా.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యమంత్రి పాత్రలో రేవంత్‌రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ తలసాని తీవ్ర సెటైర్లు వేశారు.

### '100 రోజులు ఎప్పుడో చెప్పామా?'

కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని వ్యంగ్యంగా స్పందించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం.. కానీ ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు.

### 22 మంది ఎమ్మెల్యేల సస్పెన్షన్‌కు నిరసనగా..

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహారశైలి, కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు సెప్టెంబర్ 9న కేటీఆర్‌తో సహా 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సస్పెండ్ చేశారు. దీనికి నిరసనగానే బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ నిర్వహించింది.

# మరో వారం.. వానలే!

## రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనున్న వర్షాల ఉద్ధృతి



- రానున్న 24 గంటల్లో పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు అప్రమత్తత
- హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షాలు.. సీజనల్ వ్యాధులపై ప్రజారోగ్యశాఖ హెచ్చరిక

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది.

### భారీ వర్షాలకు అవకాశం..

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.

### పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు..

నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తత..

వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్యశాఖ హెచ్చరించింది. దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, కాచి చల్లార్చిన నీటినే తాగడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి రక్షణ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపిందన్నారు. వచ్చే వారంలోగా రక్షణ, పౌర విమానయాన శాఖలు, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఒక్కో నోడల్ అధికారిని నియమిస్తామని తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్‌ను త్వరగా పూర్తి చేస్తామన్నారు. 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఇప్పటికే ఆమోదం లభించిందని చెప్పారు.
వాయుసేన వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాలు సేకరించనుందని తెలిపారు. వాయుసేన శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లు, పౌర విమానాల టెర్మినల్, నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

# దసరాకు కొత్త పింఛన్లు!

## తెలంగాణలో 2.50 లక్షల నూతన పింఛన్లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి
- వచ్చే నెల తొలివారంలో అర్హుల తుది జాబితా
- దసరా నుంచి అర్హులకు పింఛన్ సొమ్ము పంపిణీ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం శుభవార్త అందించింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను పంపిణీ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించగా.. లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వీటిలో అర్హులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయనున్నారు.

### ఇంటింటికీ వెళ్లి పరిశీలన..

దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు అధికారులు నేరుగా వెళ్లి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర వివరాలను పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే నెల తొలివారంలో అర్హుల తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. అనంతరం ప్రభుత్వ ఆమోదంతో దసరా నుంచి పింఛన్ల పంపిణీ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



### ఆగస్టు 9 నుంచి దరఖాస్తులు..

కొత్త పింఛన్ల కోసం ఆగస్టు 9 నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ అర్హతలను నిర్ధారించే పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

### ధ్రువీకరణ పత్రాలపై వెసులుబాటు..

సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని వెంటనే సమర్పించకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే అనంతరం ధ్రువీకరణ సమయంలో సంబంధిత పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు విడాకుల పత్రాలు, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ సమర్పించాలి. చేనేత, గీత, ఫైలేరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధిత శాఖల ధ్రువీకరణ అవసరం.

### 2.50 లక్షల మందికే ప్రస్తుత ఆమోదం..

ప్రస్తుతం ప్రభుత్వం 2.50 లక్షల కొత్త పింఛన్లకు మాత్రమే ఆమోదం తెలిపింది. దీంతో పూర్తి అర్హతలు ఉన్నవారిని ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయనున్నారు. అధికారులు తుది జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిన అనంతరం ఆమోదం పొందిన వారికి పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

# 253 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఫోరెన్సిక్ ల్యాబ్

- అమరావతిలోని తుళ్లూరులో నిర్మాణం
- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడి



అమరావతి, నేటిధాత్రి:
నేర పరిశోధనలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలు కీలకమని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా అన్నారు. అమరావతిలోని తుళ్లూరులో రూ.253 కోట్లతో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద రాష్ట్రస్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి, తిరుపతి, అనంతపురం, విశాఖ తదితర ప్రాంతాల్లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. డీఎన్‌ఏ నివేదికలను ఏడు రోజుల్లో, కీలక కేసుల్లో 13 గంటల్లోనే అందిస్తున్నామని వెల్లడించారు. సైబర్ నేరాల నియంత్రణకు జిల్లా స్థాయిలో 'క్లిక్' కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల్లో డ్రోన్లు, సీసీటీవీలతో భద్రతను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.

# 544 ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు!

- నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్.. త్వరలో కొత్త ప్రకటన
- డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్లు, పీడీలు, లైబ్రేరియన్ పోస్టులు

హైదరాబాద్, నేటిధాత్రి:
డిగ్రీ కళాశాల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి 2022లో జారీ చేసిన 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయాల్సిన 544 పోస్టులు ఇక పాత నోటిఫికేషన్ పరిధిలో ఉండవని స్పష్టం చేసింది.

### కొత్త నోటిఫికేషన్ త్వరలో

2022 డిసెంబర్ 31న జారీ చేసిన పాత ప్రకటనను అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం రద్దు చేసినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ప్రస్తుత నిబంధనలు, రోస్టర్, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా కొత్త నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం తదితర వివరాలు కొత్త ప్రకటనలో వెల్లడవుతాయని పేర్కొంది. పాత నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలని టీజీపీఎస్సీ సూచించింది.

# ఒక్క క్లిక్‌తో హైడ్రా సేవలు!

- వెబ్‌సైట్ ప్రారంభం.. అత్యవసర సాయం కోసం 1070
- చెరువులు, భూములు, వరద ప్రాంతాల వివరాలు అందుబాటులో
- ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీకి ఆన్‌లైన్ దరఖాస్తు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రా అధికారిక వెబ్‌సైట్‌ను కమిషనర్ రంగనాథ్ ప్రారంభించారు. హైడ్రా సేవలు, చెరువులు, భూములు, వరద ప్రాంతాలు, వర్షపాతం, వాతావరణ వివరాలను ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం కల్పించారు. అత్యవసర పరిస్థితుల కోసం 24 గంటల హెల్ప్‌లైన్ 1070 అందుబాటులో ఉంచారు. ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీకి



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించారు.








# Harish Rao: A Leader with a Massive Following

- Competence is the reason for his growing public popularity
- A trusted lieutenant to KCR
- Elected as the MLA of Siddipet seven times
- An invincible force in Telangana politics
- Played a pivotal role in the separate statehood movement
- Expert at igniting the Telangana sentiment
- A brave leader undeterred by police lathi-charges
- Renowned as the party's 'trouble-shooter'
- Critiques opponents using data and statistics
- Rendered efficient service as a minister
- Effectively challenging the Congress party as an opposition leader
- A leader successfully taking on Revanth

**Hyderabad, NetiDhathri :**
Senior Bharat Rashtra Samithi (BRS) leader and former minister Tanniru Harish Rao is one of the top-tier leaders in Telangana politics, known for his immense popularity and strategic acumen. Within the BRS party, he is recognized as the leader with the strongest mass following and command over the cadre, second only to KCR. The role he played from the days of the Telangana movement to the present, combined with his efficiency as a minister, has earned him great admiration among the public. Harish Rao began his political journey as the MLA for the Siddipet constituency at the age of 32 (in 2004). He has emerged as an invincible force in Telangana politics, winning the Siddipet Assembly constituency seven consecutive times (including by-elections) with massive majorities. He holds the national record for being the youngest person (at age 46) to be elected as an MLA six times. The majorities exceeding one lakh votes that he consistently secures stand as a testament to the strong bond he shares with the people of Siddipet. Harish Rao's fighting spirit during the movement for a separate Telangana state was extraordinary. While KCR devised political strategies from Delhi, Harish Rao spearheaded the movement on the ground in Telangana. He led from the front in historic agitations such as the 'Million March,' the 'Sakala Janula Samme' (general strike), and 'Vanta-Varpu' (cooking and dining on the streets). He repeatedly resigned from his MLA post, treating the position as trivial compared to the cause of Telangana. During the movement, he fought with unwavering determination, undeterred by police lathi-charges. His speeches and strategies played a pivotal role in igniting the Telangana sentiment among the people. Harish Rao has served as a trusted lieutenant and a constant pillar of support—a "trouble-shooter"—for BRS chief Kalvakuntla Chandrashekar Rao (KCR). Whenever the party faced a crisis or encountered difficult electoral situations, Harish Rao was the first person KCR would turn to; this is why party circles refer to him as the "Trouble-shooter." Regardless of shifts in internal party dynamics or the allocation of positions, he never wavered in his trust and loyalty towards KCR. Declaring "KCR is my mentor and my boss," he stood as a protective shield for KCR, effectively countering criticisms from the opposition. As a minister, Harish Rao demonstrated exceptional competence; whatever portfolio he undertook, he left his distinctive mark on it.

**Rare Milestones**
Throughout his long political journey, Harish Rao has not only crossed rare milestones in electoral victories but also set new records. As a leader who has never known defeat, his electoral track record is remarkable; he has emerged as an invincible force by winning the Siddipet Assembly constituency seven consecutive times—in the 2004 by-election, 2004 general election, 2008 by-election, and the general elections of 2009, 2014, 2018, and 2023. He holds the record for being the youngest person in India to be elected as an MLA six times (at just 46 years of age). While securing a majority of a few thousand votes is usually considered a significant achievement, Harish Rao set a new benchmark by winning the Siddipet seat with a massive margin of over 100,000 votes in both the 2014 and 2018 elections. Even in the 2023 elections, he secured a huge majority of over 82,000 votes. Whenever the party faced critical situations or by-elections, Harish Rao would shoulder the responsibility of ensuring victories in other constituencies and campaign across the state. A unique record in itself is the fact that, even without campaigning extensively in his own constituency of Siddipet, the local people voluntarily ensured his victory with massive majorities. A Field Commander in the Movement
Harish Rao earned the title of "Field Commander" during the movement for a separate Telangana state due to his extraordinary fighting spirit and strategic acumen. While KCR devised political strategies at the national level and held negotiations in Delhi, Harish Rao emerged as an unparalleled leader who spearheaded the movement on the ground in Telangana. He was adept at devising counter-strategies whenever opposition parties or the then-governments of the united Andhra Pradesh attempted to suppress the movement. He mobilized the masses on a massive scale and led from the front in historic agitations such as the 'Million March,' 'Sakala Janula Samme' (General Strike), 'Vanta-Varpu' (Cooking and Dining on the Road), and 'Rail Roko.' He was a fearless leader undeterred by lathi-charges or legal cases. Throughout the movement, he marched forward boldly and unflinchingly, despite the numerous restrictions and lathi-charges imposed by the police. He faced hundreds of police cases and arrests, never hesitating to go to jail or organize protests in the dead of night. Whenever an activist faced trouble or was arrested by the police, Harish Rao would personally appear at the scene; he would go directly to police stations to secure their release. It was this very quality that made him one of the most beloved leaders among the activists of the movement. His speeches played a pivotal role in clearly explaining to the grassroots public the discrimination by the rulers of the united state and the injustices Telangana faced regarding water, funds, and employment. Whenever KCR issued a call to articulate Telangana's aspirations or convey the intensity of the movement to the Centre, he would resign from his MLA post within minutes and take the cause directly to the people. In short, Harish Rao was a commander who worked like a soldier on the ground, ensuring the flame of the Telangana movement reached every village and every heart.

**Pivotal Role in the Million March and the 'Sakala Janula Samme'**
Harish Rao played an extraordinary role in the 'Million March' (March 10, 2011) and the 'Sakala Janula Samme' (General Strike; September 13, 2011)—events that stand as milestones in the history of the Telangana movement. Defying the harsh restrictions imposed by the then Seemandhra government and the police, he led from the front, acting as both a strategist and a valiant soldier on the ground. The Telangana JAC had called for a 'Million March' to be held at Tank Bund in Hyderabad on March 10, 2011. By that time, the entire city had been transformed into a fortress, teeming with thousands of police personnel and barricades. Police arrested Harish Rao at Khairatabad Junction and were transporting him in a police jeep to prevent him from reaching the venue. However, he cleverly jumped out of the moving jeep and escaped when it halted at a traffic signal. After escaping, he hitched a ride on a stranger's bike to reach the vicinity of Hussain Sagar Lake. There, he boarded a small speedboat (Jet Ski) and, bypassing police cordons via the water route, sped directly toward Tank Bund. His dramatic appearance on Tank Bund—right when the police had surrounded the area—infused the activists with unexpected enthusiasm and courage. The media and movement circles hailed Harish Rao as the "Million March Hero" for the courage he displayed on that day. The 'Sakala Janula Samme' (General Strike of All People), which began on September 13, 2011, and continued indefinitely for 42 days, shook the entire nation. Harish Rao played a pivotal role in ensuring the success of this prolonged strike at the grassroots level. His tireless efforts on the ground were instrumental in the success of the 'Janagarjana' meeting held in Karimnagar on September 12—the day before the strike began—which drew a crowd of nearly one million people. He maintained constant dialogue with the leaders of various groups—including RTC workers, Singareni coal miners, government employees, teachers, lawyers, and the general public—to mobilize them for the strike. Harish Rao personally toured the districts to ensure the success of protests such as 'Rail Roko' and 'Vanta-Varpu' (cooking and dining on the streets) across Telangana. When the government attempted to intimidate employees by invoking the ESMA (Essential Services Maintenance Act), he stood by them and ensured that the spirit of the movement remained undiminished.

**Loyalty to KCR**
Despite the shifting political landscape and changing equations in Telangana, the loyalty and unwavering integrity demonstrated by T. Harish Rao towards Bharat Rashtra Samithi (BRS) chief Kalvakuntla Chandrashekar Rao (KCR) stand out as a rarity. At a time when switching parties and criticizing leaders for personal gain is commonplace in politics, Harish Rao has consistently displayed steadfast commitment to KCR. Following the formation of the Telangana state, various changes occurred within both the party and the government. Speculation was rife that Harish Rao's prominence was waning, particularly with KTR's entry into active politics, his appointment as the party's Working President, and his growing influence within the government. Opposition parties and the media sought to exploit this narrative, devising numerous strategies to drive a wedge between Harish Rao and the party. Yet, Harish Rao never publicly voiced any discontent. Affirming that "KCR is my political mentor and my boss; I will abide by whatever decision he takes," he played a crucial role in preventing any rift within the party ranks. Regarding the opposition's tactics, rival parties would frequently claim during elections that Harish Rao had been treated unfairly and hinted at welcoming him into their fold; Harish Rao would invariably counter these claims with sharp, effective rebuttals. "I hold a place in KCR's heart; no one can separate me from him"—asserting this, he has never deviated from the party line. Whether the party was in power or is currently in the opposition, he has meticulously fulfilled only those responsibilities assigned by KCR. Following the 2018 early elections, Harish Rao did not initially receive a ministerial post in the newly formed government; for nearly nine months, he served merely as a regular MLA. Typically, a top-tier leader might express dissent if denied a ministerial position, but during those nine months, Harish Rao focused on the development of Siddipet and worked tirelessly to ensure the victory of party candidates in the Lok Sabha elections. In recognition of this quiet loyalty, KCR later entrusted him with key responsibilities, such as the Finance portfolio. Whenever the opposition attacked KCR's administration or his family, Harish Rao stood at the forefront as a protective shield, effectively countering those criticisms. He has always been proactive in presenting strong arguments—both inside and outside the Assembly—to safeguard KCR's reputation. This dedication and loyalty toward the leadership and the party have earned Harish Rao immense respect among the cadre.

**A Mentor-Protégé Bond**
2021లో ఆరోగ్య శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హరీష్ రావు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని పూర్తిగా మార్చేశారు. తెలంగాణలోని ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలనే లక్ష్యంతో రికార్డు సంఖ్యలో కాలేజీలను ప్రారంభించారు. దీనివల్ల రా ష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు భారీగా పెరిగి, స్థానిక పేద విద్యార్థులకు వైద్య విద్య లభించింది. పట్టణ పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తెచ్చారు, ఇక్కడ ఉ చిత సంప్రదింపులతో పాటుసుమారు 56 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారు. పేద ప్రజలు ల్యాబ్ పరీక్షల కోసం ప్రైవేట్ సెంటర్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయకుండా, జిల్లా కేంద్రాల్లో అత్యాధునిక టి-డయా గ్నస్టిక్స్ హబ్‌లను ఏర్పాటు చేసి 130 కి పైగా పరీక్షలను ప్రభుత్వమే ఉచితంగా చేసేలా సంస్కరణలు తెచ్చారు. కేసీఆర్ కిట్ పథకాన్ని సమర్థంగా వాడుకుంటూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ప్రసూతి వార్డులను ఆధునీకరించారు. దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శా తం రికార్డు స్థాయిలో పెరిగింది. నిరుపేదలకు పెద్ద జబ్బులు వచ్చినప్పుడు అండగా నిలిచేలా ఆరోగ్యశ్రీ వైద్య సహాయ పరిమితిని పెంచడానికి నాటి ప్రభుత్వంలో బలమైన పునాది వేశారు. నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి ఆసుపత్రులను బలోపేతం చేసి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే కిడ్నీ, లివర్ మార్పిడి శస్త్రచికిత్సలను ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా మౌలిక వసతులను కల్పించారు.

### నాయకత్వ లక్షణాలు

తెలంగాణ రాజకీయాల్లో తన్నీరు హరీష్ రావును ఒక విశిష్టమైన ప్రజా నాయకుడిగా నిలబెట్టింది ఆయనలోని అసాధారణ నాయకత్వ లక్షణాలు మరియు ప్రత్యేకమైన శైలి. కేవలం పదవుల వల్ల కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయన ఏర్పరచుకున్న బంధం వల్లే ఆయనకు ఈ స్థా యి ఆదరణ దక్కింది. హరీష్ రావుకు తన నియోజకవర్గంలోని వేలాది మంది కార్యకర్తలను, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నేతలను పేరు-పేరునా గుర్తుపెట్టుకుని పిలిచే అరుదైన జ్ఞాపకశక్తి ఉంది. ఎవరైనా కార్యకర్త కష్టంలో ఉన్నారని తెలిస్తే తక్షణమే స్పందిస్తారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి కష్టసుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఆయన దినచర్యలో భాగం. ఈ గుణమే శ్రేణులలో ఆయన పట్ల చెరగని గౌరవాన్ని పెంచింది. హరీష్ రావు దినచర్య ఉదయం 6 గంటలకే ప్రారంభమవుతుంది. ఆయన నివాసం వద్దకు వచ్చే వందలాది మంది ప్రజల వినతులను స్వయంగా స్వీకరిస్తారు. మంత్రిగా ఉన్నప్పుడు పగడంతా ఆసుపత్రులు, ప్రాజెక్టుల తనిఖీలు, సమీక్షలు నిర్వహించి.. రాత్రి పూట ప్రయాణాలు చేస్తూ మరుసటి రోజు ఉదయానికి మరో జిల్లాలో పర్యటనకు సిద్ధంగా ఉండటం ఆయన ప్రత్యేకత. ఆయన కఠోర శ్రమను చూసి కేసీఆర్ స్వయంగా "నన్ను మించిన నాయకుడు" అని కొనియాడారు. పార్టీకి ఏవైనా రాజకీయ సంక్షోభాలుఎదురైనప్పుడు లేదా క్లిష్టమైన ఎన్నికలు వచ్చినప్పుడు హరీష్ రావు సమర్థవంతమైన వ్యూహకర్త గా మారుతారు. అసంతఅప్త నేతలను శాంతింపజేయడం, ప్రత్యర్థుల వ్యూహాలను ముందే పసిగట్టితిప్పికొట్టడం, మరియు పోలింగ్ రోజున బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించడంలో ఆయన వ్యూహాత్మక చతురత అద్భుతమైనది. అసెంబ్లీలో కానీ, ప్రెస్ మీట్లలో కానీ హరీష్ రావు కేవలం రాజకీయ విమర్శలు చేయరు. ప్రతి అంశాన్ని ఖచ్చితమైన గణాంకాలు, ఆధారాలతో సహా వివరిస్తారు. ఆర్థిక అంశాలు, నీటిపారుదల ప్రాజెక్టుల వివరాలపై ఆయనకు ఉన్న అపారమైన అవగాహనతో ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొడతారు. ప్రస్తుతం ప్రతిపక్షం లో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన చేసే విమర్శలు ఎప్పుడూ ఆధారాలతో కూడి ఉంటాయి. హరీష్ రావు కేవలం తాను ఎదగడమే కాకుండా, తన కింద పనిచేసే ఎందరో యువ కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకులను రాజకీయంగా ప్రోత్సహించారు. ఎన్నికల సమయం లో యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించి, వారిని సమర్థులైన నాయకులుగా తీర్చిదిద్దడంలో ఆయన ఒక మంచి మెంటార్‌గా వ్యవహరిస్తారు. అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల కోసం శ్రమించే తత్వం, కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే ధైర్యం, మరియు అసాధారణ పరిపాలనా దక్షతలే హరీష్ రావును తెలంగాణ రాజకీయాల్లో ఒక 'కరిష్మాటిక్ లీడర్'గా మార్చాయి.

### క్రియాశీలక ప్రతిపక్షపాత్ర

2023 ఎన్నికల తర్వాత భారత్ రాష్ట్ర సమితి అధికారానికి దూరమై ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన వేళ, శాసనసభలో బిఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేతగా తన్నీరు హరీష్ రావు అత్యంత క్రియాశీలకమైన, వ్యూహాత్మకమైన పాత్రను పోషిస్తున్నారు. హరీష్ రావు కేవలం రాజకీయ వి మర్శలు చేయకుండా, పక్కా ఆధారాలు, జీవోలు, మరియు అధికారిక గణాంకాలతో ప్రభుత్వాన్నినిలదీస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన రుణమాఫీ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, క్షేత్రస్థాయిలో రైతులకు యూరియా కొరత, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయంటూ పదే పదే ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. రైతుల మరియు సామాన్యుల ప్రైవేట్ భూములను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిషేధిత 22ఏ జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని, దీనిపై ఆధారాలతో కూడిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్లు ఇస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలకు వ్యూహాలు రచిస్తున్నారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ నిధుల విడుదల పెండింగ్‌లో పెట్టడం, పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం చేకూర్చే వివాదాస్పద జీవో 97 తీసుకురావడాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. అసెంబ్లీ లోపల కాంగ్రెస్ మైకులు కట్ చేస్తూ, ప్రతిపక్ష గొంతు నొక్కుతోందని, సభను "కౌరవ సభ"గా మారుస్తోందని హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నా రు. అసెంబ్లీ గేట్ల వద్ద బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై (సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి) పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ అసెంబ్లీలో హోరెత్తించారు. ప్రభుత్వం దీనిపై చర్చించ కుండా సస్పెన్షన్లకు పాల్పడుతోందని ఆరోపిస్తూ సభ లోపల, వెలుపల దూకుడు ప్రదర్శిస్తున్నా రు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి బ్లాక్ టీషర్టు ధరించి అసెంబ్లీ ముట్టడికి యత్నించడం ద్వారా పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకోవడంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా టార్గెట్ చేస్తూ హరీష్ రావు సవాల్ రాజకీయాలకు తెరలేపారు. సిద్దిపేటలో బిఆర్ఎస్‌ను ఓడిస్తే మంత్రి పదవి ఇస్తానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా "ధైర్యముంటే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిని కాకుండా నేరుగా తనే సిద్దిపేట వచ్చి నాపై పోటీ చేయాలి" అంటూ విసిరిన సవాల్ పార్టీ క్యాడర్‌లో పెద్ద ఎత్తున జోష్ నింపింది. పార్టీ పరాజయం పాలైన తర్వాత నిరాశలో ఉన్న కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎన్నికలను దఅష్టిలో ఉంచుకుని సిద్దిపేట వంటి చోట్ల ప్రతీ వార్డులో బిఆర్ఎస్ ఆఫీసులను తెరిపించి యంత్రాంగాన్ని యాక్టివ్ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్?) ప్రక్రియలో బిఆర్ఎస్ మద్దతుదారుల ఓట్లు తొలగించకుండా ఉండేందుకు బూత్ స్థాయి ఏజెంట్లను (బీఎల్?ఏలను) అప్రమత్తం చేస్తూ క్షేత్రస్థాయి కమిటీలను నడిపిస్తున్నారు. ప్రస్తుత ప్రతిపక్ష పాత్రలో హరీష్ రావు కేవలం 'రియాక్టివ్'గా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ లోపాలను ముందే పసిగట్టి 'ప్రోయాక్టివ్'గా ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి క్లిష్టమైన ఈ కాలంలో కేటీఆర్‌తో కలిసి పార్టీని నడిపించడంలో ఆయన వ్యూహాలు అత్యంత కీలకమైనవిగా మారాయి.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించిన మంత్రి సీతక్కకు ఘన సన్మానం



- గ్రామ పంచాయతీల సొంత ఆదాయం ఇక సొంత ఖాతాల్లోనే జమ...
- పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ఇది కీలకమైన అడుగు....
- ప్రజాభవన్‌కు భారీగా తరలివచ్చిన సర్పంచులు...

**హైదరాబాద్, నేటిధాత్రి:** గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, ఆర్థిక స్వావలంబన కల్పించేలా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి సవరణ తీసుకువచ్చినందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్కకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోధాని ధూమన్న యాదవ్ నేతృత్వంలో వందలాది మంది సర్పంచులు, పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో వందలాది మంది సర్పంచ్‌లు ప్రజాభవన్‌కు తరలివచ్చి మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన సొంత ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేయాల్సిన పరిస్థితి నుంచి బయటకు తీసుకువచ్చి, ఇకపై పంచాయతీల సొంత ఖాతాల్లోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు కృషి చేసినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గజమాలతో సత్కరించారు. ఇంతకాలం గ్రామ పంచాయతీలు తమ పరిధిలో సమకూర్చుకున్న సొంత ఆదాయాన్ని నేరుగా వినియోగించుకునే అవకాశం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని సర్పంచులు తెలిపారు. గ్రామంలో అత్యవసరమైన చిన్నచిన్న పనులు చేయించుకోవడానికి కూడా నిధుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని, దీనివల్ల ప్రజలకు తక్షణ సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తేవని పేర్కొన్నారు. ప్రస్తుతం తీసుకొచ్చిన చట్ట సవరణతో గ్రామ పంచాయతీలకు మరింత ఆర్థిక స్వేచ్ఛ లభిస్తుందని, స్థానికంగా సమకూరే ఆదాయాన్ని స్థానిక అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందని సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని, ఆ దిశగా చొరవ తీసుకున్న మంత్రి సీతక్క కు ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలకు ఆర్థిక అధికారాలు పెరగడం వల్ల గ్రామాల అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ చట్ట సవరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందేలా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, పంచాయతీల సొంత ఖాతాల్లో సొంత ఆదాయాన్ని జమ చేసుకునేలా అనుమతులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కూడా సర్పంచులు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడం కేవలం చట్ట సవరణ మాత్రమే కాదని, ఇది గ్రామీణ స్థానిక సంస్థలకు నిజమైన ఆర్థిక సాధికారత కల్పించే నిర్ణయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్లను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించాలన్నది తమ ప్రభుత్వ స్పష్టమైన విధానమని మంత్రి సీతక్క అన్నారు. "గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం గ్రామ పంచాయతీ అభివృద్ధికే ఉపయోగపడాలి. ప్రజల నుంచి వసూలు చేసిన సొంత ఆదాయం కోసం పంచాయతీలు ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండకూడదు" అని అన్నారు. గ్రామ పంచాయతీలు బలంగా ఉంటేనే గ్రామాలు బలపడతాయని, గ్రామాలు బలపడితేనే తెలంగాణ అభివృద్ధి బలపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇకపై పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకొని స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. "73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తి స్థానిక సంస్థలకు అధికారాలు, విధులు, ఆర్థిక వనరులు కల్పించడమే. ఆ స్ఫూర్తికి అనుగుణంగా గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేయాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం" అని సీతక్క అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, పచ్చదనం వంటి అనేక ప్రజా అవసరాలు నేరుగా పంచాయతీలతో ముడిపడి ఉంటాయని మంత్రి చెప్పారు. ఇలాంటి పనులకు అవసరమైన ఆర్థిక వనరుల విషయంలో పంచాయతీలకు మరింత స్వేచ్ఛ ఉండాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. "పంచాయతీలను నిధుల కోసం ఎదురుచూసే సంస్థలుగా కాకుండా, తమ సొంత ఆదాయంతో తమ గ్రామ అవసరాలను తీర్చుకునే స్వయం పాలనా సంస్థలుగా తీర్చిదిద్దాలి" అని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే చట్ట సవరణకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. "ఇది సర్పంచుల విజయం మాత్రమే కాదు.. ప్రతి గ్రామ ప్రజల విజయం. గ్రామ పంచాయతీ చేతికి వచ్చిన ఆర్థిక స్వేచ్ఛ చివరకు గ్రామ ప్రజల అభివృద్ధికి ఉపయోగపడాలి" అని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామీణ స్థానిక సంస్థలను బలోపేతం చేయడంలో వెనుకడుగు వేయదని, పంచాయతీలకు అవసరమైన అధికారాలు, వనరులు, బాధ్యతలను సమన్వయంతో పెంచుకుంటూ ముందుకు వెళ్తామని సీతక్క తెలిపారు. 'గ్రామ స్వరాజ్యం మాటల్లో కాదు.. గ్రామ పంచాయతీలకు ఆర్థిక, పరిపాలనా స్వేచ్ఛ కల్పించినప్పుడే అది నిజమైన గ్రామ స్వరాజ్యం అవుతుంది. ఆ దిశలో ప్రజా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.





# నిరుపేద కుటుంబానికి అండగా ఎంజేపీ గురుకుల కార్యదర్శి సైదులు

## బాధిత కుటుంబానికి రూ.2 లక్షల తక్షణ సాయం

## తల్లికి గురుకులంలో ఉద్యోగ భరోసా

ఖమ్మం, నేటిధాత్రి:
విధి వంచించిన నిరుపేద కుటుంబానికి ఎంజేపీ గురుకుల కార్యదర్శి సైదులు అండగా నిలిచారు. విద్యార్థి కుటుంబ దుర్భర పరిస్థితులను తెలుసుకుని మానవతా దృక్పథంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయంతో పాటు విద్యార్థి తల్లికి ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

### గుండెపోటుతో విద్యార్థి మృతి

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చలిగంటి సాత్విక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. సాత్విక్ తండ్రి మానసిక వైకల్యంతో బాధపడుతుండగా.. చిన్న కుమారుడు కూడా వైకల్యంతో బాధపడుతున్నాడు. వారి చికిత్స, కుటుంబ పోషణ భారం మొత్తం తల్లిపైనే ఉంది. ఆమె హైదరాబాద్‌లో ఇళ్లల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది.

### రూ. 2 లక్షల ఆర్థిక సాయం

కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంజేపీ తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి సైదులు తక్షణమే స్పందించారు. కుటుంబానికి అవసరమైన సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సైదులు ఆదేశాల మేరకు ఎంజేపీ సొసైటీ తరఫున రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయగా.. పాఠశాల సిబ్బంది బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

### తల్లికి ఉద్యోగ భరోసా

ఆర్థిక సాయంతోనే పరిమితం కాకుండా కుటుంబానికి శాశ్వతంగా అండగా నిలవాలని సైదులు నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో సాత్విక్ తల్లికి ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారిగా కాకుండా కుటుంబ పెద్దలా స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సైదులు నిర్ణయంపై పలువురు అభినందనలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల పట్ల సైతం మానవతా దృక్పథంతో స్పందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# చర్ల మండలం మిర్చి రైతుల గోస



**చర్ల , నేటిధాత్రి:** చర్ల (భద్రాచలం నియోజకవర్గం)
: తెలంగాణలో మిర్చికి కేరాఫ్ అడ్రస్ చర్ల. ఏజెన్సీ నేలల్లో పండే చర్ల తేజ మిర్చి ఘాటుకి దేశమంతటా డిమాండ్. కానీ ఆ మిర్చి పండించే రైతు పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా ఉంది.

**ఐదు ఏసీ గోడౌన్లు ఎందుకు?** ప్రతి ఏటా చర్ల మండలంలో వేలాది టన్నుల మిర్చి ఉత్పత్తి అవుతోంది. నిల్వ సౌకర్యం లేక రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారు.సీనియర్ జర్నలిస్ట్ నరసింహ డిమాండ్: "చర్ల మండల కేంద్రంలో వెంటనే 5 మిర్చి ఏసీ గోడౌన్లను రాష్ట్ర, కేంద్ర నిధులతో 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించాలి. ఇది రైతులకు వరం అవుతుంది."ఏసీ గోడౌన్స్ ఉంటే రైతు తన పంటను 6 నెలల వరకు నిల్వ చేసుకుని, ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు.

**మద్దతు ధర 28 వేలు ఇవ్వాలి...** ప్రస్తుతం మిర్చి బస్తా ధర 15 వేలకు పడిపోయింది. పెట్టుబడి కూడా రావట్లేదు."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో బస్తాకి 25 వేల నుంచి 28 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించి, చర్ల మార్కెట్ యార్డ్ లోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి" అని రైతులు కోరుతున్నారు.

**ఏజెన్సీ రైతుకు అండ ఎవరు?** చర్ల అనేది షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడి గిరిజన రైతులు అప్పులు తెచ్చి మిర్చి సాగు చేస్తున్నారు. ఒక పంట నష్టపోతే ఏడాది పాటు కుటుంబం రోడ్డున పడుతుంది.

**ప్రభుత్వానికి ప్రత్యక్ష ప్రశ్నలు:**
1. ఖమ్మం మిర్చి మార్కెట్ కి ఉన్న సౌకర్యాలు చర్లకు ఎందుకు లేవు?
2. 20 కోట్లతో 5 గోడౌన్లు కట్టడం పెద్ద కష్టమా?
3. రైతు భరోసా, రైతు బంధు లెక్కలు చెబుతున్నారు, మరి గిట్టుబాటు ధర ఎప్పుడు?

**CM రేవంత్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి విజ్ఞప్తి**
ఏజెన్సీలోని చర్ల మండల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలి. మిర్చి రైతును కాపాడితేనే తెలంగాణ ఎకానమీకి ఊతం.
నరసింహ, సీనియర్ జర్నలిస్ట్
నేటిధాత్రి, చర్ల, భద్రాచలం నియోజకవర్గంబి

# ఓబీ తొలగింపులో లక్ష్యాలు సాధించాలి

**రోజుకు 12.1 లక్షల క్యూబిక్ మీటర్ల తొలగింపే లక్ష్యం...**




మంచిర్యాల, నేటిధాత్రి: పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేసేందుకు ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధించాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. సవరించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు. శనివారం సింగరేణి భవన్‌లో సంస్థ పరిధిలోని 15 ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓబీ తొలగింపు పనులు చేపడుతున్న 19 ఆఫ్‌లోడింగ్ సంస్థల పనితీరుపై సీఎండీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి,సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఓబీ తొలగింపు లక్ష్యాలను కచ్చితంగా సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 1,205 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు లక్ష్యం కాగా, 101 శాతం మేరకు 1,221 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించినట్లు వెల్లడించారు. అయితే 19 ఆఫ్‌లోడింగ్ సంస్థల్లో ఎనిమిది సంస్థలు మాత్రమే ఆగస్టు చివరి నాటికి వంద శాతం లక్ష్యాలను సాధించాయని తెలిపారు. వెనుకబడిన సంస్థలు పనితీరును మెరుగుపరుచుకుని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సెప్టెంబర్‌లో రోజువారీ ఓబీ తొలగింపు లక్ష్యాన్ని 7.28 లక్షల క్యూబిక్ మీటర్లుగా నిర్ణయించినప్పటికీ, పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దానిని 12.1 లక్షల క్యూబిక్ మీటర్లకు పెంచినట్లు సీఎండీ తెలిపారు. జె.వి.ఆర్. ఓసీ, మణుగూరు ఓసీ, జి.డి.కె. ఓసీ, ఆర్.జి. ఓసీ-2, ఆర్.జి. ఓసీ-3, కె.టి.కె. ఓసీ-2, శ్రీరాంపూర్ ఓసీలలో వెనుకబడిన ఆఫ్‌లోడింగ్ సంస్థలు లోటును భర్తీ చేయడంతో పాటు తాజా లక్ష్యాలను కూడా సాధించాలని ఆదేశించారు. ప్రతి సంస్థ వినియోగిస్తున్న షవల్స్,డంపర్ల సంఖ్య, లక్ష్యాల సాధనకు అవసరమైన యంత్రాల వివరాలపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. కొత్త ఓపెన్‌కాస్ట్ గనులకు సంబంధించిన ఓబీ తొలగింపు ఆఫ్‌లోడింగ్ టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు,ఎం. తిరుమలరావు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వెంకన్న,జనరల్ మేనేజర్ టి.శ్రీనివాస్‌తో పాటు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు,కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సి4 న్యూస్ కార్యాలయంలో రజినీకుమార్ కు ఘన సన్మానం




**పలు అంశాలపై ఆత్మీయంగా చర్చ....**

**మంచిర్యాల, నేటిధాత్రి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకుమార్ మంచిర్యాలలోని సి4 న్యూస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకులు, సిబ్బంది ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి,శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రజినీకుమార్ కార్యాలయ సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి,ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలతో పాటు ప్రజా సమస్యలు,వాటి పరిష్కారానికి మీడియా పోషిస్తున్న పాత్ర తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా సంస్థల బాధ్యత కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్

**హన్మకొండ/వరంగల్, నేటిధాత్రి:**



జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా - 09 బెంచీలను వరంగల్ జిల్లాలో-06, నర్సంపేట- 03 బెంచీలను ఏర్పాటు జరిగింది. మొత్తం-520 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగింది. ఇందులో సివిల్ కేసులు-64, యమ్.వి.ఓ.పి. కేసులు-53, (రూ.6,72,17,640/-), అదర్ సివిల్ కేసులు-11, క్రిమినల్ కేసులు-456 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు-26, బి.ఎస్.ఎన్.ఎల్.పి.యల్.సి.కేసులు- 06, ట్రాఫిక్ ఈ-ఛాలన్ పెట్టి కేసులు- 63,002, సైబర్ క్రైమ్-19 కేసులను పరిష్కరించడం జరిగింది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా - 12 బెంచీలను హనుమకొండ జిల్లాలో-11, పరకాల- 01 బెంచీలను ఏర్పాటు జరిగింది. మొత్తం-734 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగింది. ఇందులో సివిల్ కేసులు-56, యమ్.వి.ఓ.పి. కేసులు- 47 (రూ.61,25,961/-), క్రిమినల్ కేసులు-678 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు-41, ఎలక్ట్రిసిటి పి.యల్.సి.కేసులు-17, ట్రాఫిక్ ఈ-ఛాలన్ పెట్టి కేసులు- 36,622, సైబర్ క్రైమ్-18 పరిష్కరించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వర్షాలు.

**హైదరాబాద్, నేటిధాత్రి:** హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయని, ఇప్పట్లో ఈ వర్షాలు తగ్గే సూచనలు కనిపించడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీచేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. వీటితోపాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు

- గుంపు మేస్త్రీ -- గుంటనక్క మధ్య కుమ్మక్కు లేకుంటే నేను ఆధారాలు ఇస్తా.. సిద్దిపేటలో వంద ఎకరాల భూ బదలాయింపుపై చర్యలు తీసుకోండి...
- సీఎం పాపాల చిట్టా బయటపెట్టేందుకు ఈనెల 20 న కొడంగల్ వస్తున్నాం...
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత....
- తనకు కమీషన్లు ఎందుకంటూ అసెంబ్లీలో కమల్ హాసన్ లెక్క ఏకపాత్రాభినయం చేస్తున్నడు....



హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి సామ్రాట్.. బ్లాక్ మెయిలర్ల సంఘం అధ్యక్షుడు అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సీఎం కుటుంబ సభ్యులు, మిత్రమండలి, అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు.
అలాంటి వ్యక్తి నిన్న అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందుకంటూ కమల్ హాసన్ లెవల్ లో ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన చరిత్రను ప్రజలు మర్చిపోరని శనివారం ఆమె వీడియో సందేశాన్ని రిలీజ్ చేశారు. గుంపు మేస్త్రీ -- గుంటనక్క కుమ్మక్కయారని కవిత ఆరోపించారు. సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్ రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరు మీదకు బదలాయించాడని దానిపై చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అటు ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని అధికార, ప్రతిపక్షాల గొడవలకు వేదిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్....** రేవంత్ రెడ్డి అవినీతిలో మునిగిపోయిన సామ్రాట్ అని కవిత విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించుకోని రియల్టర్లను బెదిరిస్తే...ఇప్పుడు అధికారంలో ఉండి కుటుంబ సభ్యులు, మంత్రి మండలి మిత్రులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బ్లాక్ మెయిలర్ల సంఘం పెడితే దానికి రేవంత్ రెడ్డే అధ్యక్షుడవుతారన్నారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు ఆంధ్రా వ్యక్తులతో కలిసి క్యాష్ తో డీల్ చేసి అడ్డంగా దొరికిందెవరు? అని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు నుంచే బ్లాక్ మెయిలింగ్ తో అడ్డంగా అక్రమాలకు పాల్పడిన చరిత్ర రేవంత్ ది అన్నారు. అలాంటి వ్యక్తికి అధికారం రావటంతో అవినీతిలో రాటుదేలిన మంత్రులతో కలిసి ఇప్పుడు రాచమార్గంలో అవినీతి సామ్రాజ్యం నిర్మిస్తున్నారన్నారు. అసెంబ్లీలో తనకు కమీషన్ల అవసరమేంటనీ రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి దోచుకునే మిత్రమండలిని, భయంకరమైన కుటుంబాన్ని, అవినీతిలో రాటుదేలిన మంత్రులను భగవంతుండు ఇచ్చాడని చెప్పారు. 22 ఏ ను పొంగులేటికి, ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఇసుక ను సీతక్కకు రాసిచ్చి వారి ద్వారా కమీషన్లు పొందుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని కవిత విమర్శించారు. మూసీ నుంచి ఇసుక వరకు ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడుతున్నారని కవిత మండిపడ్డారు. స్వాతిముత్యంలో కమల్ హాసన్ మాదిరిగా అసెంబ్లీలో ఏకపాత్రాభియనం చేస్తూ సుద్దపూసనని నటిస్తే ప్రజలు నమ్మరని అన్నారు.

**గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కు...** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అవినీతి కోసం అటు బీఆర్ఎస్ తో, ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడని కవిత ఆరోపించారు. ముఖ్యంగా గుంటనక్కతో గుంపు మేస్త్రీ కుమ్మక్కయ్యాడని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా సిద్ధిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీష్ రావు తన తండ్రి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడని కవిత చెప్పారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలను పంపిస్తానన్నారు. నిజంగా గుంటనక్కతో గుంపుమేస్త్రీ కుమ్మక్కు కాకపోతే చర్యలు తీసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దుమ్ముంటే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉంటేనే సభకు వస్తారా...** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు...కాంగ్రెస్ కన్నా ఎక్కువగా దోచుకున్నారని కవిత అన్నారు. ఆ పార్టీ నాయకులకు ప్రజల కోసం పోరాటం చేయాలన్న సోయి లేకుండా పోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి తన గొప్పులు చెప్పుకుంటూ సభను తన అడ్వర్ టైజ్ మెంట్ కోసం వాడుకుంటే బీఆర్ఎస్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కౌంటర్ చేసే వాళ్లే సభలో లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేస్తే...కౌన్సిల్ లో ఎందుకు మాట్లాలేదని ప్రశ్నించారు. కౌన్సిల్ లో వాకౌట్ చేయాల్సిన అవసరమేమొచ్చిందని నిలదీశారు. ప్రజలు బీఆర్ఎస్ కు ఎందుకు ఓటు వేశారో అత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. అధికారంలో ఉంటేనేసభకు వస్తారా అంటూ బీఆర్ఎస్ ను ప్రశ్నించారు.

**అసెంబ్లీలో పరిణామాలు ఆవేదన కలిగించాయి...** అసెంబ్లీలో ఇటీవల జరిగిన పరిణామాలు ఆవేదన కలిగించాయని కవిత అన్నారు. ప్రజా సమస్యలను చర్చించాల్సిన వేదికను అధికార, ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలను వదిలి ఒకరినొకరు తిట్టుకోవటానికే అసెంబ్లీని వేదికగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పది నిమిషాలు అధికార, ప్రతిపక్షాలు కలిసి పనిచేస్తే లక్షలాది మంది ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. కానీ ఆ సోయి మర్చి అధికార, ప్రతిపక్షాలు ప్రజాధనం దుర్వినియోగం చేశాయన్నారు. అటు బీజేపీ సభ్యులుసైతం ప్రజా సమస్యలు వదిలి కాంగ్రెస్ కు కొందరు, బీఆర్ఎస్ కు కొందరు బీఆర్ఎస్ కు మద్దతిచ్చారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

**కొడంగల్ వేదికగా రేవంత్ పాపాల చిట్టా బయటపెడతాం....** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాపాల చిట్టాను కొడంగల్ వేదికగా బయటపెడతామని కవిత అన్నారు. ఈ నెల 20 న కొడంగల్ లో పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు కొడంగల్ వేదికగానే ముఖ్యమంత్రి అవినీతిని ప్రజలు ముందు పెడతామని కవిత చెప్పారు.

# డీజే లకు అనుమతి లేదు వినాయక మండప నిర్వహణదారులకు పోలీసుల సూచనలు

**గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్సై బి అశోక్....**

గణపురం, నేటిధాత్రి:



గణపురం మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వహణదారులతో సమావేశం నిర్వహించిన సీఐ కరుణాకర్ రావు, ఎస్. ఐ. అశోక్. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్ద తొమ్మిది రోజుల పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడటం వంటి అంశాలపై నిర్వహణదారులకు పలు సూచనలు చేశారు. అలాగే ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా పోలీసులకు సహకరించాలని మండపాలనిర్వహణదారులను కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ బి. అశోక్ పాల్గొని మండపాల నిర్వహణదారులకు పలు సూచనలు చేశారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డికి మట్టి వినాయకుడి అందజేత



**హైదరాబాద్, నేటిధాత్రి:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి మట్టి వినాయకుడిని అందజేశారు. మట్టి గణపతుల వినియోగంతో జల, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు తెలిపారు. ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించాలి

▸▸ఎస్సై యాకూబ్....



కోదాడ, నేటిధాత్రి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ ఎస్సై యాకూబ్ పిలుపునిచ్చారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన ప్రభుత్వ నిబంధనలపై నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుకు ముందుస్తుగా పోలీసు, విద్యుత్, మరియు స్థానిక అధికారుల నుంచి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఉత్సవాల పేరుతో ప్రజలకు ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలిగించకూడదని సూచించారు. రాత్రి వేళలో సౌండ్ సిస్టమ్స్, డీజే ల వినియోగంపై ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకుల కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూనే ఉత్సవాలను విజయవంతం చేయడానికి భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో రూరల్ పరిధిలోని వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు, నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి



కొడిమ్యాల, నేటిధాత్రి: జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో, వీబీ జీరాంజీ నిధుల ద్వారా కొడిమ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 13వ వార్డులో రూ. 8 లక్షలతో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే 11వ వార్డులో రూ. 3 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, కొడిమ్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, వార్డు సభ్యులు మహేందర్, నర్సింగారావు, గౌతమి, శ్రీజ, నాయకులు వినోద్ రెడ్డి, నాగార్జున, యాదవ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో బోరుబావికి మోక్షం.. వినాయక మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు!

కోదాడ, నేటిధాత్రి:

▸▸సర్పంచ్ మందుల నాగయ్య...



గుడిబండ గ్రామంలోని బొడ్రాయి వద్ద గత రెండేళ్లుగా మూలనపడిన బోరు బావికి ఎట్టకేలకు మోక్షం లభించింది. స్థానిక గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ఈ బోరుకు మరమతులు చేయించారు. దీంతో రెండేళ్లుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజల సమస్య తీరినట్లు అయింది. మరమ్మతులు పూర్తి కావడంతో బోరు నుండి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలియజేశారు. మరో వైపు గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ పర్యవేక్షణలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బందితో మండపాల పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను నిర్వహించి శుభ్రం చేయించారు. పిచ్చి మొక్కలను తొలగించారు. పండుగ వాతావరణం దెబ్బతినకుండా గ్రామ పరిశుభ్రంగా ఉండేలా చూసేందుకు గ్రామ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, మరియు గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట రౌడీ షీటర్లకు ముందస్తు కౌన్సిలింగ్..సీఐ వెంకటయ్య



సూర్యాపేట, నేటిధాత్రి: వినాయక చవితి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు, సమస్యాత్మక వ్యక్తులకు ముందస్తు కౌన్సిలింగ్ నిర్వహించారు. పండుగ వేడుకల సందర్భంగా ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ వెంకటయ్య హెచ్చరించారు. వినాయక మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో ఎలాంటి గొడవలు వివాదాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పట్టణంలో పాత నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లుగా నమోదైన వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న సుమారు 30 మందికి పైగా వ్యక్తులపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎలాంటి అనుమానాస్పద ఘటనలు లేదా గొడవలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అజయ్, సందీప్ రెడ్డి, కనకరత్నం, పోలీసు సిబ్బంది శ్రీరాములు, రామ నరసయ్య, పురుషోత్తం యాదవ్, నిరంజన్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నూతన సీఐ ని కలిసిన సర్పంచులు



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్ హైకోర్టు న్యాయవాది దుప్పటి ప్రవీణ్ కొంపెల్లి గ్రామ సర్పంచ్ సడల శ్రీకాంత్ వజినపల్లి గ్రామ సర్పంచ్ బాణాల రమేష్ ఆరేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

▸▸విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయుల కృషే కీలకం: కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లనే విద్యార్థులు విద్యా రంగంలో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నస్పూర్లోని కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.విద్యా రంగంలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలిచేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 631 కేసుల పరిష్కారం




పరకాల, నేటిధాత్రి: పరకాల జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ జి.సాయి శరత్ అధ్యక్షతన బెంచ్ నిర్వహించారు.లోక్ అదాలత్ సభ్యులు ఒంటేరు రాజమౌళి,ఎ.రవికుమార్ పాల్గొనగా 627 క్రిమినల్,3 సివిల్,ఒక బ్యాంక్ పీఎల్‌సీ కేసులు కలిపి 631 కేసులు పరిష్కరించారు.12,05,600 నగదు రూపంలో సేకరించారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి జి.సాయి శరత్ తెలిపారు.కోర్టు ఫీజు లేకపోవడంతో పాటు సమయం,ఖర్చు ఆదా అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుకట్ల శ్రీనివాస్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రుధిర, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మెరుగు శ్రీనివాస్, న్యాయవాదులు, పరకాల, దామెర, ఆత్మకూర్, శాయంపేట పోలీసు అధికారులు,బ్యాంకు అధికారులు,కక్షిదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం ఆరోగ్యంపై కొండా సురేఖ ఆరా

▸▸మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.

▸▸ఆసుపత్రికి వెళ్లి పరామర్శ..



వరంగల్, నేటిధాత్రి: మాజీ ఓఎస్డీ సుమంత్ తండ్రి శ్రీ నార్ల సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఆయనకు అవసరమైన మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు. సుబ్రహ్మణ్యం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కొండా సురేఖ ఆకాంక్షించారు.

## గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ప్రశాంతంగా నిర్వహించాలి.



▸▸జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్....

భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు.గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపనకు పోలీస్ క్లియరెన్స్ కోసం పూర్తిగా నింపిన ఇంటిమేషన్ ఫారంను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. ప్రతిష్ఠాపన స్థలం, తేదీతో పాటు నిమజ్జన ఊరేగింపు తేదీ, సమయం, మార్గం, నిమజ్జన ప్రదేశం వివరాలను స్పష్టంగా పేర్కొనాలి వారు సూచించారు

## పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



▸▸రాజకీయ, చేనేత రంగాల్లో పద్మశాలీలు మరింత ఉన్నతంగా ఎదగాలి...

▸▸జిందం కళ చక్రపాణి....

హైదరాబాద్/సిరిసిల్ల, నేటిధాత్రి: అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్‌లో నిర్వహించిన పద్మశాలి ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగాల్లో చేనేత, వస్త్ర వ్యాపార రంగం ముఖ్యమైనదని అన్నారు. మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో వస్త్రం కూడా అంతే ముఖ్యమని, అటువంటి వస్త్రాలను తయారు చేసే గొప్ప కులవృత్తి పద్మశాలీలకు ఉందన్నారు.చేనేత, వస్త్ర తయారీతో పాటు ఇతర రంగాల్లోనూ పద్మశాలీలు అభివృద్ధి సాధిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలోనూ మరింత ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి ఆదర్శవంతమైన పాలన అందించాలని మార్కండేయ భగవానుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూతనంగా ఎంపికైన పద్మశాలి సామాజిక వర్గ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు, మాజీ మంత్రి ఎల్. రమణ, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగిట్ల స్వామి, తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.సన్మాన గ్రహీతలుగా సిరిసిల్లకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు దార్నం అరుణ లక్ష్మీనారాయణ, దూడం రజిని శ్రీనివాస్, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, మంచె రేణుక శ్రీనివాస్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యేల్ల లక్ష్మీనారాయణ, గౌడ రాజు తదితర సిరిసిల్ల పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## వివాదాలు మానసిక మరియు శారీరక ఆరోగ్యానికి మంచివి కావు

▸▸రాజీ మార్గంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం -- జాతీయ లోక్ అదాలత్



సిరిసిల్ల, నేటిధాత్రి: ప్రజలు చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా చేసుకొని శారీరకంగా, ఆర్థికంగా, మానసికంగా నష్టపోకుండా, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ అన్నారు.శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గౌరవనీయులైన సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ చేయదగిన కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఒక మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు, మానసిక ప్రశాంతతను కోల్పోవడం కంటే, ఇరుపక్షాలు పరస్పర చర్చల ద్వారా రాజీకి రావడం ఉత్తమమైన మార్గమని పేర్కొన్నారు. భార్యాభర్తలు చిన్నచిన్న విభేదాల కారణంగా విడిపోకుండా, ఒకరినొకరు అర్థం చేసుకొని కలిసి జీవించాలని సూచించారు. అదే విధంగా అన్నదమ్ములు ఆస్తులు, భూమి వంటి విషయాల్లో తగాదాలకు వెళ్లకుండా, కుటుంబ ఐక్యతను కాపాడుకోవాలని కోరారు. “కలిసి ఉంటే కలదు సుఖం” అనే మాటను గుర్తు చేశారు. అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి విభజన దావాలు మరియు భూ వివాదాలు వంటి వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు అందించిన ప్రోత్సాహం మరియు సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా లోక్ అదాలత్ కార్యక్రమాల గురించి ప్రజలకు విస్తృతంగా సమాచారం అందిస్తూ, న్యాయ సేవాధికార సంస్థ కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి డి ఎల్ ఎస్ ఏ పి. లక్ష్మణాచారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి సర్పంచ్ కృతజ్ఞతలు

▸▸మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ హర్షం - మంత్రి సీతక్కకు ధన్యవాదాలు...



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: గ్రామ పంచాయతీల ఆదాయాన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.
పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ట్రెజరీ విధానం వల్ల ఇన్నాళ్లూ నిధులు డ్రా చేయడానికి ఇబ్బందులు పడేవారమని, ఇప్పుడు గ్రామసభ తీర్మానంతో నేరుగా నిధులు వాడుకోవడం వల్ల గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని సర్పంచ్ విజయ రవీందర్ అన్నారు.

## పట్టాభిరామఅలయానికి పట్టు వస్త్రాలు బహుకరణ



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రనికి చెందిన శ్రీ శే తిరుణహరి శ్రీనివాస చార్యులు ప్రమీల దంపతుల కుమారుడు తిరుణహరి శశిధర్ శ్రీలత దంపతుల కుమార్తె నేత్ర షణ్ముకి మొదటి జన్మదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని పట్టాభి రామ అలయానికి పట్టువస్త్రాలు బహుకరించి ప్రత్యేక పూజలు చేసారు అనంతరం ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనలు అందించారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీ



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో ఈరోజు పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సహజసిద్ధమైన, పర్యావరణహిత పదార్థాలను ఉపయోగించి వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను ఉత్సాహంగా తయారు చేశారు. సంప్రదాయాలను గౌరవిస్తూనే పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.సంప్రదాయాన్ని జరుపుకుందాం -- ప్రకృతిని కాపాడుకుందాం; ప్లాస్టర్ ఆఫ్ పారిస్, హానికర రసాయనాలకు దూరంగా ఉండండి” అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివ శంకర్, డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్ రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , హానికర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నివారించి, మట్టి మరియు ఇతర సహజ పదార్థాలతో తయారు చేసిన పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని సూచించారు. పర్యావరణం, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ పర్యావరణహిత వేడుకల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు విగ్రహాల తయారీలో చురుకుగా పాల్గొనడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ మరియు కాలుష్య నివారణపై ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, బృందస్ఫూర్తి, పర్యావరణ బాధ్యతతో పాటు మన సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందింది.విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం చురుకైన భాగస్వామ్యంతో పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## తాలిపేరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి



చర్ల, నేటిధాత్రి: తాలిపేరు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే టూరిజం జాబితా లో చేర్చి ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది చర్ల మండల అధ్యక్షులు ఇర్ప అంజిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీరబోయిన శేఖర్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి వాజేడు మండలం బొగత జలపాతం వరకు ఏర్పాటు చేయబోయే టూరిజం హబ్ లో కిన్నెరసాని బొగత జలపాతం పులిగుండాలతో పాటుగా ప్రకృతి అందాలకు నిలయమైన తాలిపేరు ప్రాజెక్టు పేరు లేకపోవడం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటకాన్ని వెనుకబాటు చేయడమే అని అన్నారు సుదూరమైన చత్తీస్గఢ్ అడవుల్లో నుంచి వస్తున్న తాలిపేరు ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు చత్తీస్గడ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్నటువంటి తాలిపేరు ప్రాజెక్టును సందర్శక ప్రాంతంగా తీర్చిదిద్దినట్లయితే మూడు రాష్ట్రాల నుంచి పర్యాటకులు అత్యధికంగా వస్తారు తాలి పేరు ప్రాజెక్టు దగ్గర బోటింగ్ ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి అన్నారు దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అంతేకాకుండా తాలిపేరు చుట్టూ దట్టమైనఅడవులు ఉండటం వల్ల ఎన్నో రకాల వనమూలికలు ఉంటాయి కాబట్టి తాలిపేరు దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల్లో వనమూలికల ప్లాంటేషన్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు దీని ద్వారా ఆయుర్వేద విద్యను అభ్యసించే వాళ్లకు ఈ ప్రాంతం సందర్శనకు ప్రాంతంగా మారుతుందని అన్నారు కాబట్టి ఐటిడిఏ పిఓ భద్రాద్రి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ టూరిజం హబ్ లో తాలిపేరు ప్రాజెక్టు పేరును చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కారం పద్మ తెల్లశీ సునీత తులసి తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం.



▶▶ పర్యావరణం పరిరక్షిద్దాం...

**కమలాపూర్/హనుమకొండ, నేటిధాత్రి:** రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రకృతి సిద్ధంగా మట్టితో తయారైన వినాయక ప్రతిమలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాల ఏకోక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు రసాయ నాలతో తయారైన వినాయక ప్రతిమలను పూజించకుండా మట్టితో తయారైన వినాయక విగ్రహాలను పూజించాలని వారిలో మార్పు తీసుకురావాలని ప్రతి ఒక్కరూ మట్టితో తయారైన విగ్రహాలని పూజించాలని కోరారు. రసాయనలతో తయారైన విగ్రహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని,వినాయక విగ్రహాలను తొమ్మిది రోజుల పూజానంతరం చెరువులో, నీటి గుంటలలో, నిమజ్జనం చేయడం వల్ల వాటిలో ఉండే నీరంతా కలుషితమవుతుందని అందులో ఉన్న జంతుజాలం చనిపోతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని ఉద్దేశంతోనే పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి తల్లిదండ్రులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ స్కూల్ గేమ్స్ 2026-27 సీజన్ పోటీలు తెలంగాణ వ్యాప్తంగా వివిధ స్థాయిలలో ప్రారంభమైనాయి ఇందులో భాగంగా కేజీబీవీ టేకుమట్ల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ లో పోటీలలో మొదటి స్థానం కైవాసం చేసుకున్నారు మండల స్థాయి ఎస్ జీఎఫ్ లో గెలుపొందిన విద్యార్థులను అంకుషాపూర్ సర్పంచ్ తోట సునీత సాగర్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్స్ సప్న పిఈటీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు

# కోదాడలో ఈనెల 19న మెగా జాబ్ మేళా

▶▶ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు...



**కోదాడ, నేటిధాత్రి:** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా ఈనెల 19న కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి కాన్వెంట్ ఆవరణలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన భారీ జాబ్ మేళా జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను దరి చేర్చాలని సంకల్పంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల చొరవతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని అర్హత కలిగిన ప్రతి ఒక్క నిరుద్యోగి, యువతీ యువకుల కొరకు 200 కంపెనీలకు పైగా పాల్గొంటున్న ఈ మెగా జాబ్ మేళా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అసెంబ్లీకి డుమ్మా కొడితే చర్యలు ఎప్పుడు

▶▶ ఎమ్మెల్యేల గైర్హాజరుపై నిబంధనలు ఉండాలి...

▶▶ బొచ్చు రాజు టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజు...



**పరకాల, నేటిధాత్రి:** ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని రాజు అన్నారు. మాజీ సీఎం,ఎమ్మెల్యే కేసీఆర్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల సమస్యలను ప్రస్తావించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులకు గైర్హాజరైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నప్పుడు ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోతే వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని ప్రశ్నించారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల గైర్హాజరుపై జీవో జారీ చేసే ధైర్యం సీఎం రేవంత్‌రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.

# నూతన విద్యుత్ ఎస్ ఈని



▶▶ సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** నూతనంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎం ఆర్ టి సెక్షన్ నుండి ప్రమోషన్ పొంది భూపాలపల్లి ఎస్ ఈగా సదానందం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా టీవీఏఈ జేఏసీ చైర్మన్ నాగుల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జాక్ నాయకులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదానందం సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని, భూపాలపల్లి ఎస్ ఈ గా వారి ఆధ్వర్యంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆర్టిజన్ ఆన్-మ్యాన్డ్ కార్మికులకు వారి హయాంలో ఎగ్జిస్టింగ్ సర్వీస్ రూల్స్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. రవి రవి రాము దసరథ రామ్ రెడ్డి సురేందర్ రెడ్డి రాజేంద్ర ప్రసాద్ రాజు సామర్ల బిక్షపతి అంకుష్ విద్యాసాగర్ శ్రీధర్ రవికుమార్ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశుడిని భక్తితో పూజిద్దాం పర్యావరణం కాపాడుదాం

▶▶ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణానికి మట్టి వినాయక ప్రతిమలను పంపించినందుకు రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మట్టి గణేశుడి ప్రతిమలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈనెల 14న వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

▶▶ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రజలకు ఉచితంగా, సత్వర న్యాయం అందించే లక్ష్యంతోనే చట్టపరంగా న్యాయసేవాధికార సంస్థలు ఏర్పాటయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జే.జీవన్ కుమార్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు, హైకోర్టు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు లోక్ అదాలత్‌లు నిరంతరం కొనసాగుతున్నాయని, రాజీకి అవకాశం ఉన్న (కంపౌండబుల్) క్రిమినల్, మోటార్ వాహన ప్రమాదాలు కుటుంబ వివాదాల కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగడం వల్ల సమయం, డబ్బు వృథా కావడమే కాకుండా మనశ్శాంతి కరువవుతుందని పేర్కొన్నారు. చిన్నచిన్న వివాదాలను సామరస్యపూర్వకంగా రాజీ చేసుకోవడం ద్వారా గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించబడతాయని, ప్రజల మధ్య సోదరభావం పెంపొందుతుందని వివరించారు. అయితే ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఇరువర్గాలు స్వచ్ఛందంగా మాత్రమే రాజీకి ముందుకు రావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల భూపాలపల్లి ఆర్.డి.ఓ హరికృష్ణ గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఏ. రాములు భూపాలపల్లి డి.ఎస్పి సంపత్ రావు పోలీస్ అధికారులు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్థానిక ప్రజల పాల్గొన్నారు

# యాదగిరిగుట్టలో ఘనంగా అమావాస్య అన్నదానం

▶▶ ఏభక్తులకు అన్నప్రసాద వితరణ -- అన్నదాతలకు ఘన సన్మానం.....

▶▶ ఏఆర్యవైశ్య సేవా సమితి యాదగిరిగుట్ట.....





**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** "అన్నదానం మహాదానం.. సేవే పరమో ధర్మం" అనే స్ఫూర్తితో యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి--యాదగిరిగుట్ట ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక్షేత్రంలోని సింహద్వారం సమీపంలో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వ్యవస్థాపకులు, ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. సేవా కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆహారం పంచడం అంటే ఆనందాన్ని పంచడమేనని, అన్నప్రసాదం భక్తుల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యుల ఐక్యతతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ ఈ అన్నదాన కార్యక్రమాన్ని పలువురు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం నిర్వహించారు. బెలిదె సరిత--నవీన్ కుమార్ గుప్త కుటుంబం తమ తల్లిదండ్రులు కీ.శే. బెలిదె రాజేశ్వర్ గుప్త, కళావతి గార్ల జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణకు సహకరించారు. అలాగే పోకల వైశాలి--రాము గుప్త కుటుంబం తమ అత్తమ్మ కీ.శే. యెలిమేటి లత గారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. నైనికా తన కుమార్తె కీ.శే. కొడితాల శిరీష గారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. వంగపల్లి విజయలక్ష్మి--అంజయ్య స్వామి కుటుంబ సభ్యులు కూడా అన్నప్రసాద వితరణకు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శ్రీనివాస్, రంగా సత్యనారాయణ, లింగ సత్యనారాయణ, కొండూరు నరసింహ, సంగునూరి భాను, ఎలకంటి మోహన్, తాళ్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. "సేవలోనే సామాజిక శ్రేయస్సు -- కలిసికట్టుగా సేవా కార్యక్రమాలు" అనే స్ఫూర్తితో యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

# బిఆర్ఎస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి - ప్రముఖ జర్నలిస్టు కూన శ్రీను ల కుటుంబానికి పరామర్శ

▶▶ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్...



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూన భద్రాద్రి తల్లి , ప్రముఖ పాత్రికేయులు కూన శ్రీనివాస్ (నానమ్మ) కూన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి,మల్లమ్మ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో సమ్మిగౌడ్ వెంట సామల నరసయ్య, కూన సారయ్య,మంద విక్రమ్,నీలం సుమన్, రవి తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ విద్యా పర్యటన కు ఎంపికైన బండారు నరేందర్

▶▶ అభినందనలు తెలిపిన ఎం ఈ ఓ కాలేరు యాదగిరి...



**కేసముద్రం, నేటిధాత్రి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విదేశీ విద్యా విధానాలు, విద్యా విలువలు మరియు ఉత్తమ విద్యా పద్ధతుల పరిశీలన కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుండి ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి కాలేరు యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న బండారు నరేందర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ విద్యా పరిశోధనా కార్యక్రమానికి ఎంపిక కావడం మహబూబాబాద్ జిల్లాకు, కల్వల పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం మరియు చైనా దేశాల్లో అమలవుతున్న ఆధునిక విద్యా విధానాలు, విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల అభివృద్ధి, పాఠశాల నిర్వహణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను పరిశీలించి, వాటిలో ఉపయోగకరమైన అంశాలను మన విద్యా వ్యవస్థలో అమలు చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బండారు నరేందర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన విదేశీ విద్యా పరిశీలన విజయవంతంగా సాగాలని, ఈ అనుభవం ద్వారా మరిన్ని ఉత్తమ విద్యా పద్ధతులు పాఠశాలలకు అందుబాటులోకి రావాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ఆకాంక్షించారు.

# వర్తక సంఘం అధ్యక్ష పదవికి మాధవులు రాజీనామా



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దుకాణాల ఓనర్లు ఏర్పాటు చేసుకున్న 'వర్తక వెల్ఫేర్ సంక్షేమ సంఘం' అధ్యక్ష పదవికి గడ్డమీది మాధవులు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన తన రాజీనామా లేఖను సంఘ కార్యవర్గానికి సమర్పించారు. గత రెండేళ్లకు పైగా సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన.. ప్రస్తుత వ్యక్తిగత కారణాల వల్ల సంఘ కార్యకలాపాలకు తగిన సమయం కేటాయించలేకపోతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సమయం ఇవ్వలేకపోతే సంఘానికి అన్యాయం చేసినట్లవుతుందనే భావనతోనే స్వచ్ఛందంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించి, బాధ్యతల నుంచి ఉపశమనం కల్పించాలని ఆయన కార్యవర్గాన్ని కోరారు.

# పర్యావరణహిత వినాయక చవితి వేడుకలు

▶▶ మట్టి వినాయకుడి తయారీతో విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ



**నస్పూర్, నేటిధాత్రి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యానగర్ సీసీసీ నస్పూర్‌లోని శ్రీ కృష్ణవేణి ప్లే అండ్ హై స్కూల్‌లో పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సహజసిద్ధమైన పదార్థాలతో మట్టి వినాయక విగ్రహాన్ని తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పండుగలను ఆనందంగా నిర్వహించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని "పర్యావరణాన్ని కాపాడుదాం -- ప్రకృతిని ప్రేమిద్దాం" అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతంగా పండుగలను నిర్వహించడంపై అవగాహన పెంపొందిందని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయకమండపాల వద్ద డిజేలకు అనుమతి లేదు.

▶▶ కమిటీ సభ్యులకు నిబంధనలు సూచన.

▶▶ ఎస్సై పోచంపల్లి సతీష్.



**చిట్యాల, నేటిధాత్రి:** అచిట్యాల పోలీస్ స్టేషన్‌లో చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై. సతీష్ ఆదేశాల మేరకు, ఎస్ఐ పోచంపల్లి సతీష్ వినాయక మండపాల కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వినాయక మండపాల నిర్వహణకు సంబంధించి కింది కీలక నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు:ఆన్‌లైన్ దరఖాస్తు: నిర్వాహకులు అందరూ ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలి. దీనికోసం అధికారిక వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకుల బాధ్యత: కమిటీ సభ్యులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా ఎప్పుడూ మండపం వద్దే అందుబాటులో ఉండాలి. డీజేలకు అనుమతి లేదు: మండపాల వద్ద డీజేల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. పండుగను పూర్తిగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. శబ్ద కాలుష్య నియంత్రణ: రాత్రి 10 గంటల తర్వాత పెద్ద సౌండ్స్‌తో పాటలు పెట్టకూడదు. విద్యుత్ శాఖ అనుమతి: విద్యుత్ కనెక్షన్ కోసం సంబంధిత విద్యుత్ శాఖ నుండి విధిగా అనుమతి తీసుకోవాలి. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా: రోడ్లకు ఎలాంటి అంతరాయం కలగ విధంగా, రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు పక్కగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. స్థల యజమాని అనుమతి: మండపాలు ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించి సంబంధిత యజమాని అనుమతి పొందాలి. సైబర్ భద్రత అవగాహన: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి మండపం వద్ద తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారి సైబర్ పోస్టర్లను ప్రదర్శించాలి. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల్లో డీజేలకు అనుమతి లేదు..

▶▶ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

▶▶ ఆర్కేపి ఎస్ఐ జె. శ్రీధర్...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాల సమయంలో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్సై శ్రీధర్ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తదితరులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని డీజే ఆపరేటర్లను కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం, పోలీసు శాఖ నిర్దేశించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీధర్ కోరారు.

# గొర్లవీడు గ్రామంలో మెడికల్ క్యాంపు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవీడు గ్రామంలో కీ!! శే! !ఐలాపురం వీరమ్మ స్మారకార్థమ్ మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ మండల విద్య సాగర్ రెడ్డి, మండల రవీందర్ రెడ్డి హాజరై ప్రారంభించినారు గొర్లవీడు గ్రామంలో సుమారుగా 150 మందికి గుండె పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి కంటి పొరలు, శుక్లముల సమస్యను గుర్తించి ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించినందుకు నిర్వాహకులు ఐలాపురం హరినాథ్, పుష్పలీల, వీరస్వామి, పారిజాతలకు,మెడికవర్ హాస్పిటల్ వారికి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరూ ఈ యొక్క క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ సంతోష్, లయన్స్ క్లబ్ వెంకన్న,పినగాని నరసయ్య ధరణి రమణచారి,ఎడ్ల నరేష్,కోలా రాజు కుటుంబ సభ్యులు మియాపురం రవి లలిత,మాటూరి పారిజాతం, విజయగిరి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదల సంక్షేమమే లక్ష్యం - చింతలపల్లి సర్పంచ్ నరేష్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ప్రజా పాలనలో పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చింతలపల్లి గ్రామ సర్పంచ్ నరేష్ అన్నారు. శనివారం చింతలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ నరేష్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ స్మార్ట్ కార్డులు అందిస్తామని, ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు అందుకుని సంతోషం వ్యక్తం చేశారు.



# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు
# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.



"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘువేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999


సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:
ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:
మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

●"ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం

●ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:
రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×న% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..
బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..
బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..
బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం
మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి
భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి
ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి
కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి
మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి
మెంతి పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి
జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదులు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్
ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్
ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై
డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్
ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిల్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్
ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.







# దళితుల పట్టాలపై ధనవంతుల కన్ను..!

## నిరుపేదలకు ఇచ్చిన జాగలపై ఆక్రమణ యత్నం?

- 120 మందికి కేటాయించిన స్థలాలు.. పట్టాల భూమిపైనా కన్ను
- భూ కబ్జా వెనుక బదాబా బులెవరు? దుండగులకు సహకరిస్తున్నదెవరు?
- భూ ఆక్రమణదారులకు మాజీ కార్పొరేటర్ల అండ ఉందా?
- పట్టాలు పరిశీలించి జాగలు కాపాడాలని లబ్ధిదారుల వేడుకోలు

వరంగల్, నేటిధాత్రి:
నిరుపేద దళితులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలపై కొందరి కన్ను పడిందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని ఎల్బీనగర్ 13వ డివిజన్‌లోని షాదీఖానా ప్రాంతంలో సర్వే నంబర్ 7లో ఉన్న ప్రభుత్వ భూమి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే దోనపూడి రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌కు చెందిన నిరుపేద దళిత కుటుంబాలకు 60 గజాల చొప్పున 120 మందికి పట్టాలు కేటాయించినట్లు లబ్ధిదారులు చెబుతున్నారు.

### ఏళ్లుగా కబ్జాల పర్వం..!

ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన స్థలాలు కాలక్రమేణా ఆక్రమణలకు గురవుతూ వచ్చాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు భూమి చేతులు మారిందని, ప్రస్తుతం మిగిలి ఉన్న స్థలంపైనా కొందరు ఆక్రమణదారులు కన్నేశారని పేర్కొన్నారు. ఇటీవల మిగిలిన స్థలాన్ని చదును చేసేందుకు ప్రయత్నించగా పట్టాలు కలిగిన స్థానికులు అడ్డుకుని నిరసన తెలిపినట్లు తెలిపారు.

### పట్టాలు ఉన్నా.. జాగలు ఎక్కడ?

నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, వాటిని అనుభవించే పరిస్థితి లేకుండా పోతోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కేటాయించిన స్థలాలను అధికారులు గుర్తించి, సరిహద్దులు నిర్ధారించి, ఆక్రమణలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### భూ కబ్జా వెనుక బడాబాబులెవరు? దుండగులకు సహకరిస్తున్నదెవరు?

పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన జాగపై కొందరు కబ్జాదారులు కన్నేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్థలాన్ని చదును చేయించి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించినట్లు ఆరోపించారు. అయితే ఈ వ్యవహారం వెనుక కొందరు మాజీ కార్పొరేటర్లు ఉన్నారని, బడాబాబులతో కలిసి భూ ఆక్రమణకు చక్రం తిప్పుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. భూ ఆక్రమణదారులకు మాజీ ప్రజాప్రతినిధుల అండ ఉందా? పేదల పట్టాల జాగను కబ్జా చేసేందుకు తెరవెనుక సహకారం అందిస్తున్నదెవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గుతేల్చాలని బాధితులు కోరుతున్నారు.
జిల్లా కలెక్టర్ స్పందించి సర్వే నంబర్ 7లోని భూమిపై సమగ్ర విచారణ జరిపించాలని, గతంలో జారీ చేసిన పట్టాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు వారి స్థలాలను గుర్తించి అప్పగించడంతో పాటు మిగిలిన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు.
నిరసనలో కోట బిక్షపతి, కోట సరళక్క, జన్ను పద్మారావు, చిన్నగారి నాగరాజు, జంగలి రవీందర్, సింగారి కృష్ణంరాజు, గార్ల రాకేష్, కటారి భాగ్య, తొగరి సోను తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షంలోనూ మృతుల కుటుంబాలకు అరూరి పరామర్శ



వర్ధన్నపేట, నేటిధాత్రి:
భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి, ధైర్యం చెప్పిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.
పర్వతగిరి మండలం బూర్గుమల్ల గ్రామానికి చెందిన బొబ్బల భగీరథరెడ్డి కుమార్తె లక్ష్మీచంద్రరెడ్డి పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో మృతి చెందారు. అలాగే సోమారం గ్రామానికి చెందిన రాపాక మధు తల్లి సమ్మక్క మృతి చెందారు. వారి పార్థివదేహాలకు అరూరి రమేష్ నివాళులర్పించారు.



అనంతరం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మడ్డి కుమారస్వామి ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లిన అరూరి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.
ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ ఎం. మనోజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ప్రారంభం

- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కేసుల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్‌లు
- ఉదయం నుంచి కక్షిదారులు, న్యాయవాదుల హాజరు.. సాయంత్రం పరిష్కారమైన కేసుల వివరాలు




వరంగల్, నేటిధాత్రి:
జాతీయ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మూడో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. న్యాయ సేవా సదనం భవనంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల చైర్‌పర్సన్లు బి.వి. నిర్మలా గీతాంబ, ఎం. రామకృష్ణ సునీత కార్యక్రమాన్ని ప్రారంభించారు.
లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసుల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఇరు జిల్లాలకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు. బ్యాంకులు, బీమా సంస్థలకు సంబంధించిన అధికారులు కూడా హాజరై కేసుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ, డీసీపీ ధార కవిత, వరంగల్, హన్మకొండ న్యాయవాదుల సంఘాల అధ్యక్షులు సి. హెచ్. ఉపేందర్, చకిలం ఉపేందర్, చొల్లేటి రామకృష్ణతో పాటు పలువురు న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు, బ్యాంకు, బీమా సంస్థల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్రచికిత్స



బెంగళూరు, నేటిధాత్రి:
బెంగళూరు మహదేవపుర నియోజకవర్గం హూడీలోని మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్రచికిత్స విజయవంతమైంది. సెరిబ్రల్ అనూరిజం, ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్ (ఏవీఎం)తో బాధపడుతున్న హాసన్ జిల్లాకు చెందిన 38 ఏళ్ల వ్యక్తికి కుడి ఫ్రాంటో-టెంపోరో-పారిటల్ (ఎఫ్‌టీపీ) క్రానియోటమీ నిర్వహించారు.
రోగికి కుడి ఫ్రాంటల్ ప్రాంతంలోని మిడిల్ సెరిబ్రల్ ఆర్టరీ (ఎంసీఏ) బైఫర్కేషన్ అనూరిజంతో పాటు కుడి పారిటల్ ప్రాంతంలో స్పెట్జర్-మార్టిన్ గ్రేడ్-2 ఏవీఎం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో కుడి ఎఫ్‌టీపీ క్రానియోటమీ ద్వారా ఎంసీఏ బైఫర్కేషన్ అనూరిజానికి క్లిప్పింగ్ చేసి, కుడి పారిటల్ ఏవీఎంను శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా తొలగించారు.
ఈ శస్త్రచికిత్సను సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, స్పైన్ సర్జన్ డాక్టర్ ఆనంద్ వి.కె. నేతృత్వంలో నిర్వహించగా, కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ యశ్వంత్ సందీప్ చికిత్సా బృందంలో పాల్గొన్నారు. సుమారు ఆరు గంటల పాటు శస్త్రచికిత్స కొనసాగిందని, ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నారని డాక్టర్ ఆనంద్ తెలిపారు.

### లక్ష మందిలో ముగ్గురికే..

ఈ వ్యాధి అరుదుగా కనిపిస్తుందని, కొన్ని సందర్భాల్లో వంశపారంపర్య కారణాలు కూడా ఉంటాయని డాక్టర్ ఆనంద్ తెలిపారు. లక్ష మందిలో కేవలం ముగ్గురు, నలుగురిలో మాత్రమే ఈ సమస్య కనిపించే అవకాశం ఉందన్నారు. తలనొప్పి, వినికిడి లోపం, దృష్టిలో మార్పులు, మూర్ఛలు, నీరసం వంటి లక్షణాలు కనిపించవచ్చని వివరించారు.

### ఆరు రోజుల్లోనే ఇంటికి..

**రోగి సంతోష్ మాట్లాడుతూ తొలుత తీవ్రమైన తలనొప్పితో ఇబ్బంది పడ్డానని తెలిపారు. పలు ఆసుపత్రులను సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదని, మెడికవర్‌కు వచ్చిన అనంతరం వైద్యులు వ్యాధి వివరాలను పూర్తిగా వివరించి శస్త్రచికిత్స నిర్వహించారని చెప్పారు. శస్త్రచికిత్స జరిగిన ఆరు రోజులకే ఇంటికి వెళ్లే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్స అనంతరం పుర్రె నిర్మాణాన్ని పునరుద్ధరించడంలో క్రానియోటమీ కీలకమని వైద్యులు తెలిపారు. అరుదైన, సంక్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించడం ద్వారా మెడికవర్ వైద్య బృందం వైద్యరంగంలో మరో విజయాన్ని నమోదు చేసిందన్నారు.**



# వీధి కుక్కల బెడద ప్రజల్లో భయం!

- పట్టణంతో పాటు గ్రామాల్లో గుంపులుగా సంచారం..
- ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి



పరకాల,నేటిధాత్రి
పరకాల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వీధికుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది.కాలనీలు,ప్రధాన రహదారులు,వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాదచారులు,ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.చిన్నారులు,మహిళలు,వృద్ధులు ఒంటరిగా బయటకు రావడానికి జంకుతున్న పరిస్థితి నెలకొంది.ఉదయం,సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లేవారు సైతం వీధికుక్కల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు.ద్విచక్ర వాహనాల వెంట కుక్కలు పరుగెత్తడంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలు,బస్టాండ్లు,నివాస ప్రాంతాలు,మార్కెట్ ప్రాంతాల్లోనూ వీటి సంచారం అధికంగా ఉన్నట్లు ప్రజలు చెబుతున్నారు.

### పెరుగుతున్న కుక్కల సంఖ్యతో ఆందోళన

వీధికుక్కల సంఖ్య క్రమంగా పెరుగుతున్నప్పటికీ వాటి నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం,ఆహార వ్యర్థాలను రోడ్లపై పడేయడం వల్ల కుక్కలు గుంపులుగా చేరుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.దీంతో సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని చెబుతున్నారు.గ్రామాల్లో గ్రామపంచాయతీ అధికారులు,పరకాల పట్టణంలో మున్సిపల్ అధికారులు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయాల్లో,వృద్ధులు బయటకు వచ్చే వేళల్లో కుక్కల గుంపులు సంచరించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ప్రమాదాలు జరగకముందే స్పందించాలి

పరకాల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వీధికుక్కల సమస్యపై సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.నిబంధనలకు అనుగుణంగా కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వీధికుక్కల బెడదను నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,ప్రమాదాలు చోటుచేసుకునేలోపే సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

### చిన్నారులను బయటకు పంపాలంటే భయంగా ఉంది

మా గ్రామంలో వీధికుక్కల సంఖ్య బాగా పెరిగింది. ఉదయం,సాయంత్రం సమయాల్లో వీధుల్లో గుంపులుగా కనిపిస్తున్నాయి. పిల్లలు పాఠశాలలకు వెళ్లే సమయంలో,వృద్ధులు పనుల నిమిత్తం బయటకు వచ్చినప్పుడు వాటి వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది.గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను అధికారులు పరిశీలించి,కుక్కల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలి.ప్రజలు భయపడకుండా స్వేచ్ఛగా రాకపోకలు సాగించే పరిస్థితి కల్పించాలి.



-సింగాడి రాంగోపాల్ రెడ్డి, వెల్లంపల్లి గ్రామస్తుడు

### సమస్యను పట్టించుకుని చర్యలు తీసుకోవాలి

పరకాల పట్టణంలోని పలు కాలనీల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి.ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై వెళ్లేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కొన్నిసార్లు కుక్కలు అకస్మాత్తుగా వాహనాల ముందుకు రావడంతో వాహనదారులు అప్రమత్తంగా వెళ్లాల్సి వస్తోంది.కాలనీల్లోని ప్రజలు ఈ విషయాన్ని పలుమార్లు గమనించినా సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం కనిపించడం లేదు.మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది,ప్రమాదం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.



-మడికొండ ఆనంద్,పరకాల పట్టణవాసి

### రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందులు

మా గ్రామంలో వీధికుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయంగా ఉంది.ప్రధానంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారిని కుక్కలు వెంబడిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఒంటరిగా వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది.అధికారులు గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు చెత్తాచెదారం తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి. సమస్య తీవ్రతరం కాకముందే అధికారులు స్పందించి ప్రజలకు భద్రత కల్పించాలి.



-కాసగాని సాయికుమార్ గౌడ్,కామారెడ్డిపల్లి గ్రామస్తుడు

# లైంగిక వేధింపుల కేసులో డీ-10 విజేత రాజు అరెస్టు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన డీ-10 డ్యాన్స్ షో విజేత రాజును మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. లైంగికంగా వేధించడంతో పాటు సినిమా అవకాశాల పేరుతో మోసం చేశారంటూ ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 9న పోలీసులు కేసు నమోదు చేశారు.
ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు రాజును అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే రాజుపై కేసు నమోదు చేసిన విషయాన్ని మియాపూర్ పోలీసులు కొంతకాలం గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. తాజాగా విషయం వెలుగులోకి రావడంతో డ్యాన్స్ షో వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### ఆరోపణలపై దర్యాప్తు

యువతి చేసిన ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999